భారత్ బిజిలి;
ఎలక్ట్రిక్ మోటార్లు
వివిధరకముల హెచ్. పి & ఆర్ పి ఎమ్.
అధికారముపొందిన డీలర్లు
చందూలాల్ "టి. పారిఖ్ ప్రయివేట్ లిమిటెడ్.
నికింద్రాబాద్ – నిజామాబాద్ – వరంగల్.



సంపుటం 12 సంచిక 45 రిజిష్టరీ నం H. 45 స్థాపితం 1925

గోలకొండపత్రిక

16—2—1957 హైదరాబాద్ సోమవారము
సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.
4 పేజీలు 7 నయాపైసలు

వ్యాయామ క్రీడలకు అధికప్రోత్సాహం

హైదరాబాద్, ఫిబ్ర 15. హైదరాబాద్ స్టేట్ సెంట్రల్ స్పోర్ట్సు బోర్డు కృషివల్ల రాష్ట్రంలో వ్యాయామ క్రీడా కార్యకలాపాలు పెరుగుచున్నవి దీనికి అనుబంధంగా 15 క్రీడాసంస్థలు కలవు ఈ బోర్డుకు ప్రభుత్వం ఏటా రు 15 వేల చిరాళం ఇస్తున్నది. ముప్పది సంవత్సరాల వరకు ఇది ఫతేమైదాన్ పెవిలియన్‌ను స్విమ్మింగ్ పూల్‌ను ప్రభుత్వం నుండి కిరాయాకు తీసుకొన్నది నికింద్రాబాద్ ఎమ్ఖానా గ్రౌండ్‌ను మరియు పెవిలియన్‌ను గూడా కిరాయాకు తీసుకొంటున్నది బోర్డు స్టేడియం నిర్మాణానికై పథకాన్ని సిద్ధంచేసినది.

విద్యాస్థాయి పడిపోవడానికి నాల్గు కారణాలు

పాఠశాలలు, తరగతులలో విద్యార్థుల సంఖ్యను పరిమితం చేయాలి

ఎస్. ఎస్. ఎల్. సి. లో తక్కువశాతం విద్యార్థులు కృతార్థులవడానికి కారణాల్ని పరిశీలించిన కమిటీ సిఫార్సులు

హైదరాబాద్ ఫిబ్రవరి 15

పాఠశాలలో 750 మందికి ఎక్కువ మంది, తరగతిలో 40 మంది కంటె ఎక్కువ విద్యార్థులు లేకుండా పరిమితం చేయాలనీ, ప్రొమోషన్‌కు తరగతి రికార్డునుకూడ పరిగణనకు తీసుకోవాలనీ, ఉపాధ్యాయుని సాయిని పెంచాలనీ ఆంధ్ర ప్రాంతంలో ఎస్.ఎస్ ఎల్ సి. పరీక్షలో తక్కువశాతం విద్యార్థులు కృతార్థులయిన కారణాలను దర్యాప్తు చేసిన కమిటీ సిఫార్సు చేసింది

పాఠ్యప్రణాళిక, పాఠ్యపుస్తకాలు, పరీక్షలు, తదితర విద్యాసమస్యల్ని పరిశీలించి తగు అభివృద్ధిని సాధించడానికి పరిశోధనా బ్యూరోను వెంటనే ఏర్పాటు చేయవలసినదని కూడ కమిటీ కోరింది

ఆంధ్ర జిల్లాలలో ఎస్–ఎస్–ఎల్–సి– పరీక్షలో తక్కువశాతం కృతార్థులు కావడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గత ఆగస్టులో ముగ్గురు సభ్యులతో యీ కమిటీని నియమించినది విజయనగరం మహారాజా కళాశాల రిటైర్డు ప్రిన్సిపాల్ డా॥ ఎ–ఎల్–నారాయణ అధ్యక్షుడు, స్వర్గీయ గుడిమెళ్ళ రంగారావు వాయుడు, (ఎం–ఎల్–సి–), శ్రీ ఆంధోనీరెడ్డి, (ఎం–ఎల్–ఏ–) సభ్యులు.

ఈ కమిటీ వివిధ రకాల పాఠశాలలు 150 ని సందర్శించి ఉపాధ్యాయులు, విద్యార్థులు, తలిదండ్రులు, మేనేజిమెంట్లతో చర్చలు జరిపి మొన్న నే నివేదికను తయారుచేసి ప్రభుత్వానికి సమర్పించినది

తన సుదీర్ఘమైన నివేదికలో కమిటి విద్యాస్థాయి తగ్గిపోవడానికి, విద్యార్థులలో క్రమశిక్షణ లోపించడానికి కారణాలనుకూడ పేర్కొన్నది. అందు ముఖ్యమైన కారణాలు

(1) వార్షిక, బిల్లి పరీక్షలకు ఎక్కువ ప్రాధాన్యం యివ్వడం, (2) పాఠశాల, తరగతి గదులలో విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండటం (3) సమర్థతక్కువైన, తక్కువ జీతాల ఉపాధ్యాయులు, వారిలో నాయకత్వం లోపించడం (4) రాజకీయ పార్టీలు విద్యార్థుల్ని ఎన్నికల ప్రచారంలో ఉపయోగించుకోవడం (5) విద్యార్థులు, ఉపాధ్యాయులు రాజకీయాలలో ఎక్కువగా పాల్గొనడం

చాల ఉన్నత పాఠశాలలలో– ముఖ్యంగా పట్టణాలలో– రద్దీ ఎక్కువగా ఉన్నదనీ దీనివలన ఉపాధ్యాయునికీ, విద్యార్థులకూ సన్నిహితమైన సంబంధాలు లేకుండా పోతున్నవనీ కమిటీ పేర్కొన్నది.

—....

బద్రూకా కళాశాల

హైదరాబాద్, ఫిబ్ర 15

ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్–ఛాన్సలర్ డా॥ డి. ఎస్ రెడ్డి బద్రూకా కళాశాల విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ కళాశాల విద్యా విద్యార్థుల అభివృద్ధికి అభినందించారు.

ప్రిన్సిపాల్ శ్రీ కె- అనంతరామన్ ఆయనకు స్వాగతం చెప్పారు ప్రధాన కార్యదర్శి శ్రీ కేశవరావు వార్షిక్య నివేదికను చదివారు–

ప్రస్తుత గ్రామ పరిపాలనా విధానం సక్రమంగాలేదు

మంత్రి వి బసవరాజు భావం

విజయవాడ, ఫిబ్రవరి 15

వ్యవసాయోత్పత్తి, నీటి పరిపాలన, గ్రామారోగ్యంపై కృష్ణాజిల్లా గోష్ఠి ప్లానింగ్ మంత్రి శ్రీ వి- బసవరాజు ప్రారంభోత్సవం చేశారు ప్లానింగ్ శాఖ కార్యదర్శి శ్రీ సి- నరసింహం అధ్యక్షత వహించారు.

శ్రీ వి- బసవరాజు తన ప్రసంగంలో బిటిషు వారేర్పాటు చేసిన ప్రస్తుత గ్రామ పరిపాలనా విధానం వేట భారతదేశ వ్యవస్థకు అనుకూలంగా లేదని చెప్పారు, పంటపండించడాన్ని తెచ్చి, ఆరోగ్య పరిస్థితుల్ని బాగుపరచి, నిరక్షరాస్యతను నిర్మూలించడం అవసరమన్నారు

వివిధ రాజకీయ పార్టీల ఆశయాలలో ఏకత్వం లేనిదే యీ సంక్షేమ చర్యలు ఫలించవన్నారు

.....

ప్రభుత్వోపాధ్యాయుల మహాసభలు

వివిధ అంశాలపై జరిగిన గోష్ఠుల వివరాలు

(మా ప్రత్యేక విలేఖరి)

హైదరాబాద్, ఫిబ్రవరి 15

ఫిబ్రవరి 7, 8 తేదీలలో హైదరాబాద్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోపాధ్యాయుల సంఘ మహాసభల సందర్భంలో 8 వ తేదిన ప్రాథమిక విద్య, "భాషాలోధన", "సెకండరీ విద్య" "బాలుర పఠనాభిరుచులు" "విద్యా పరిపాలన"లపై సమావేశాలు జరిగినవి "ప్రాథమికవిద్య" సెక్షనల్ కాన్ఫరెన్సుకు హైదరాబాదు నగర విద్యాధికారి శ్రీ టి వి. నారాయణ అధ్యక్షత వహించిరి ఉస్మానియా విశ్వవిద్యాలయములోని ఉపాధ్యాయ శిక్షణా కళాశాల ఉపన్యాసకులు శ్రీ నియస్ సుబ్బారావు చర్చను ప్రారంభించిరి వివిధ ఉపన్యాసకుల చర్చల సారాంశమును, శ్రీ శేషాద్రిశాస్త్రి నివేదిస్తూ తెలంగాణాలో పత్యేకం ఒకపోస్టు గ్రాడ్యుయేటు బేసిక్ ట్రెయినింగ్ కాలేజి, పరిశోధనా కేంద్రం ప్రభుత్వం నెలకొల్పాలని ప్రధానముగ కోరబడ్డదని తెలిపారు బేసిక్ ట్రెయినింగ్ పాఠశాలలలోని శిక్షణ పొందిన ఉపాధ్యాయులకొరత, వృత్తి పనుల సామగ్రి, నిర్వహించుటకు వలసినంత స్థలము లేకపోవుట, పట్టణ ప్రాంతాలలో బేసిక్ పాఠశాలలు నెలకొల్పలేకపోవుట, తగు "గైడన్స్ లిటరేచర్" బేసిక్ పాఠశాలలకు పరఫరా చేయలేకపోవుట పరిణామైన ఉపాధ్యాయులను బేసిక్ శిక్షణకు ఎన్నుకొనకపోవుట నేడు యెదుర్కొనుచున్న క్లిష్ట సమస్యలని వక్తలు పేర్కొన్నారు

"భాషాబోధన" విద్యామహాసభకు ఉస్మానియా యూనివర్సిటి ఎక్స్‌టెన్షన్ సర్వీసెస్ కోఆర్డినేటర్ శ్రీ యస్ కృష్ణారావు అధ్యక్షత వహించారు శ్రీ బిదురు శేషయ్య చర్చను ప్రారంభిస్తూ బాలల వాఙ్మయ సృష్టికనువైన సూచన లిచ్చారు పిల్లల వయసు, మనస్తత్వము: అభిరుచులు, పరజాలము, వాతావరణము దృష్టిలో నుంచుకొని వేర్వేరు గ్రేడుల పుస్తకములను శాస్త్రీయపద్ధతిని వ్రాయవలె

(4 వ పేజీ చూడుడు)

దక్షిణ దేశంలో శ్రీమతి ఇందిరాగాంధీ పర్యటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15

కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధీ మార్చి నెలలో కేరళలోనూ, యితరదక్షిణరాష్ట్రాలలోనూ పర్యటిస్తారని తెలుస్తున్నది

కేరళ ఎం పి. లు ఆమెను కలిసి తమ రాష్ట్రంలో పర్యటించవలసినదని కోరగా ఆమె అంగీకరించినది

కేరళ పరిస్థితిపై ఆమె వారితో చర్చించినది.

తాను కాంగ్రెసు అధ్యక్షురాలు కాగానే కేరళలో తిరిగి కాంగ్రెసును గెలిపించడానికి శక్తికొలదీ పనిచేయాలని ఆమె నిర్ణయించుకొన్నది.

—....

మునిసిపాలిటీలు పంచాయితీలకుఅప్పులు

రాష్ట్ర ప్రభుత్వానికి అభ్యర్థన

హైదరాబాద్, ఫిబ్ర 15

ఆంధ్రలోని 23 మునిసిపాలిటీలు, పంచాయితీలు స్థానికవస్తువు నిమిత్తం మొత్తం రు. 8 లక్షల ఋణాన్ని అడిగినవి.

అందు పంచాయితీ తక్కువ ఆదాయంగలవారికి గృహాల నిర్మాణానికై రు. 52,600ను, విజయవాడ, అమలాపురం మునిసిపాలిటీలు అందుకే చెరో రు. 48,000 అడిగినవి విశాఖపట్నము మునిసిపాలిటీ కౌన్ ప్లానింగుకు రు 40 000ను అడగ్గా 14 పంచాయితీలు తలో 2000 మ కమ్యూనిటీ పాయిఖానాలు మున్నగువాటి నిమిత్తం అడిగినవి,

ప్రభుత్వోద్యోగులచే ఫిబ్రవరి 27 న, 'క్విట్ వర్క్' దినము

రాష్ట్ర వ్యాప్తంగా జరుపుటకు కార్యాచరణ సమితి ఆదేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 15

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అమలు జరుపనున్న పే కమిటి సిఫారసులపట్ల తీవ్రఅసమ్మతిని ప్రదర్శించుటకు రాష్ట్రంలోని 2 లక్షలకుపైగల యన్. జి. ఓలు, ఉపాధ్యాయులు, వాల్గవ తరగతి ఉద్యోగులు ఫిబ్రవరి 27న "పనిమానివేత" దినము నిర్వహింపనిర్ణయింపబడినది.

ఫిబ్రవరి 1 వ రాష్ట్ర వ్యాప్తంగా జరుపబడిన దీక్షాదినము తర్వాత తమ కనీసపు డిమాండ్ల సాధనకై జరుపు ఉద్యమంలో రెండవదశగా ఫిబ్రవరి 27వాడు నిరసన రూపుదాల్చగలదు ఈ రోజున తమ నిరసన తెలుపుతూ కార్యాలయముల అధికారులకు నిరసన లేఖలు పంపుచూ ఆఫీసులకు, పాఠశాలలకు వెళ్ళకుండ రాష్ట్ర ఉద్యోగులు పనిని నిలిపివేస్తారు ఈనిర్ణయము ఆంధ్రప్రదేశ్ యన్. జి ఓల సంఘం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోపాధ్యాయ సంఘం, ఆంధ్రప్రదేశ్ సెక్రెటేరియట్ సంఘం, ఆంధ్రప్రదేశ్ వాల్గవ తరగతి ఉద్యోగుల సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి తరపున ప్రకటింపబడ్డది రాష్ట్రమందలి ఉద్యోగులందరికి పై ఆదేశం పంపబడింది. ప్రభుత్వోద్యోగులేకాక, స్థానిక సంస్థలు, ప్రయివేటు మేనేజిమెంట్లకింద పనిచేయు ఉపాధ్యాయులుకూడ యీ ఉద్యమములో పాల్గొంటారు

దీక్షాదినంనాడు చూపబడిన క్రమశిక్షణ, పాటించాలనుకుంటే 'క్విట్-వర్క్' దినమునాడు కూడ ప్రదర్శించవట్లు అధ్యక్షత్వం వహించిన కమిటి సూచన తెచ్చినది తమ కనీసపు డిమాండ్లను సాధించు వరకు ఉద్యమం సాగిస్తామనియు, యిటీవల వెల్లూరులో ముఖ్యమంత్రి ఉపన్యాసములో ఉద్యోగులను విమర్శించడంలో తగు ఔచిత్యం లోపించినదనియు, దేశాభివృద్ధికి కృషి చేయుటలో, దేశమువట్ల తమ గాఢమైనశక్తినివినియోగించుటలో రాష్ట్రోద్యోగులు యెవరికి తీసిపోరనియు, ప్రజాభిప్రాయ లక్ష్యముల దృష్టిలోనైనా ప్రజాభిప్రాయంలో భాగంగా ఎప్పుడో లభింపచేయవలసిన కాలాకాలిక కనీసపుసహాయం రాష్ట్రోద్యోగులు కోరుట అవమానము కాదనియు, వేతనాల పెంపుదల ప్రజాభిప్రాయవిజయమున కత్యంత దోహద మివ్వగలదనియు, ఆమియా గత్యంతరం లేక యేరాజ్యాంగము అమోదించిన ప్రజాస్వామ్య పద్ధతిలో తగు క్రమశిక్షణతో తమ ఉద్యమాన్ని నడుపుట కుపక్రమించితిమని కార్యాచరణ సమితి ప్రతినిధి తెలియపరిచారు

ఉత్తర కొరియాకు జపాన్‌లోని కొరియన్ల చేరవేత

అడ్డగించి తీరుతామని దక్షిణ కొరియా ప్రకటన

సియోల్, ఫిబ్ర 14

జపాన్‌లోఉన్న 3,00,000 మంది కొరియన్లలో ఎవ్వరినీ ఉత్తర కొరియాకు వెళ్ళనివ్వకుండా చేయడానికి దక్షిణ కొరియా వేడు తమ నౌకా, వైమానికదళాల ద్వారా తీవ్రచర్యను గైకొనవగలమని ప్రకటించినది కొరియన్లను ఉత్తర కొరియాకు చేరవేయడాన్ని అడ్డగించి తీరుతామని దక్షిణ కొరియాకుచెందిన యుశాహో జపాన్‌కు హెచ్చరిక చేశాడు ఈ పరిస్థితి దూరప్రాచ్యంలో వివాదానికి దారితీయవచ్చునని కూడ పేర్కొన్నాడు.

ఫిబ్రవరి 15వ తేదీన జరిగే సమావేశంలో మునిసిపల్ బండిఫారు హైదరాబాదులో తమ సంఘాన్ని ఏర్పాటు చేసుకుంటారు.

....—

సంస్కృత భాషా ప్రాధాన్యం

డా॥ ఆరేంద్రదశర్మ వివరణ

హైదరాబాద్, ఫిబ్ర 15

ఉస్మానియా విశ్వవిద్యాలయ సంస్కృత శాఖాధ్యక్షుడు డా॥ ఆర్యేంద్రదశర్మ 18వ తేదీన నిజాం కళాశాల సంస్కృత సమితి వీడ్కోలు సమావేశంలో ప్రసంగిస్తూ సంస్కృత విద్యాభ్యాసం యొక్క ప్రాధాన్యతను వివరించారు–చాలమంది విదేశీ పండితులు సంస్కృత ప్రాధాన్యతను గమనించి అభినందించారని ఆయనన్నారు

హరిజన సంక్షేమానికి ప్రభుత్వ కృషి

ప్రభుత్వం ఇచ్చే సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యామంత్రి సలహా

హైదరాబాద్, ఫిబ్ర 15

అధికోత్పత్తి, నిరుద్యోగ నిర్మూలన, ఆర్థిక సమానత్వం, సాంఘిక న్యాయం లభింపచేయుటకు సాంఘిక సంబంధాలలో మార్పు అవసరమని రాష్ట్ర విద్యా మరియు సాంఘిక సంక్షేమ మంత్రి ఎస్.బి.పి పట్టాభి రామారావుగారు సూచించారు.

హరిజనులు మారుతున్న సంఘ వ్యవస్థ అను శిక్షణకై హైదరాబాద్ ఆకాశవాణి కేంద్రంనుండి చేసిన ప్రసంగంలో వీరు మన దేశంలో శతాబ్దాలుగా నిలిచిన ఫ్యూడలిజము వల్ల కొన్ని వర్గాలు సృష్టింపబడి, దేశం వెనుకబడటానికికూడా కారణమైనదని అభిప్రాయపడినారు

"హరిజనులు పూర్తిదేశంలో 5 58 లక్షల మంది ఉన్నారు ఆంధ్రదేశములో వీరి సంఖ్య 58 లక్షలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వీరి ఆర్థిక, సాంఘిక పరిస్థితుల అభివృద్ధికి తగు చర్యలు తీసుకొంటున్నది అస్పృశ్యతా నివారణకు ప్రభుత్వం శాసనాన్ని చేసినది. అయినా, ఇది ఇంకా కూడుట వేళ్ళతో పెరికివేయబడవలెను కేంద్రపై ప్రజాస్వామిక సూత్రాలపై క్రొత్త సాంఘిక విలువలు రూపొందాలి"

శ్రీరామారావుగారు యిలా తెలిపారు

భారతప్రభుత్వం హరిజన విద్యార్థులకు ఉచిత బోధన, స్టయిపెండ్లు, స్కాలర్‌షిప్‌లు, ఉచితంగా పుస్తకాలు, స్టేషనరీకొన్నిస్థలాలలోవస్త్రాలు మధ్యాహ్న భోజన పదుపాయాలు కల్పిస్తున్నది. 1944-45 లో భారత ప్రభుత్వం హరిజన విద్యార్థులకై స్కాలర్‌షిప్‌ల మీద రు. 48 వేలు ఖర్చు చేయగా, ఇది 1956-57 లో రు. 88 లక్షలకు పెరిగినది వెనుకబడిన తరగతులు, షెడ్యూల్డు తెగలు మరియు కులాలకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏటా రు. 45 లక్షల వ్యయ పరుస్తున్నది. విదేశాలలో ఉన్నత విద్యాభ్యసనకై భారత ప్రభుత్వము హరిజనులకు స్కాలర్‌షిప్‌ల ఇస్తున్నది హరిజన వాడల అభివృద్ధికై రాష్ట్రప్రభుత్వం ఏటా రు. 4 లక్షల వ్యయపరుస్తున్నది గృహ వసతి, వైద్య పదుపాయాల కల్పిస్తున్నది.

హరిజన సంక్షేమ పమస్య క్లిష్టమైనది- హరిజనులలో జాగృతి కలుగాలి- తమ కాళ్ళపై తాము నిలబడుటకు వారు కృషి చేయాలి- ప్రభుత్వము యిచ్చే సహాయాన్ని సద్వినియోగం చేసుకొవాలి- భారతదేశములో సమాజరహిత వ్యవస్థను నిర్మించాలి

.....

కలకత్తా రేవు పనివారల సమ్మె

కలకత్తా, ఫిబ్ర 15

తమ వాంఛితాలుపూర్తిచేయబడని కారణంగా అక్షేపణ సూచకంగా రేవు పనివారలు పని మానివేశారు. ఇందువల్ల కలకత్తా రేవులో నిలిచి ఉన్న 47 నౌకలనుండ సామానులు దింపడం, ఎక్కించడం చాలావరకు ఆగిపోయినది

—

జూనులో వరంగల్ ఇంజనీరింగ్ కాలేజి

కేంద్ర మంత్రి ప్రకటనపట్ల హర్షామోదాలు

వరంగల్, ఫిబ్ర 14

వర్సే జూన్ మండి వరంగల్‌లో ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభించబడుతుందని లోకసభలో కేంద్ర ప్రభుత్వ శాస్త్రీయ పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ చేసిన ప్రకటను యిక్కడ అంతా ఆహ్వానించారు. ఇంజనీరింగ్ కళాశాల కమిటీ కార్యదర్శి శ్రీ పి. శ్రీనివాసరావు యిందుకు దోహదం చేసినవారందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

.....

రష్యాతో ఇతోధికంగా వాణిజ్య సంబంధాలు

భారతదేశం పెంపొందించుకొనవచ్చునని కేరళ ముఖ్యమంత్రి

కొత్తఢిల్లీ, ఫిబ్ర 15

ఇండియా-సోవియట్ యూనియన్‌లమధ్య వాణిజ్య సంబంధాలు పెరుగడానికి విస్తృతంగా అవకాశాలుకలవని మాస్కోనుండి తిరిగి వచ్చిన కేరళముఖ్యమంత్రి శ్రీ ఇ-ఎమ్-ఎస్.నంబూద్రిపాద్ పేర్కొన్నారు.

భారత ప్రభుత్వం యీ అవకాశమును వినియోగించుకొని తన శిక్షణ ప్రణాళికల అధిక విజయవంతం చేసుకొనవచ్చని అన్నారు వీరు. నేడు నంబూద్రిపాద్ భారత ప్రధాని నెహ్రూను కలిశారు జాతీయ అభివృద్ధి మండలి వచ్చే నెల సమావేశమయినప్పుడు కేరళ ముఖ్యమంత్రి అందు సోవియట్ రష్యా భారతదేశానికి ఇవ్వజూపే సౌకర్యాలు వినియోగించుకొనవలెనని కోరగలరు.

ఏనూత్న వాతావరణంలో బడ్జెట్ సెషన్

ఫిబ్రవరి 20వ తేదీన బడ్జెట్ ప్రతిపాదన

హైదరాబాద్, ఫిబ్ర 16

నేటి మధ్యాహ్నం ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెటు సమావేశం ప్రారంభం కానున్నది. ఈ తడవ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీనుండిభిన్నవాదులుకొందరు వీడిపోయి డా॥చెన్నారెడ్డినాయకత్వంలో "డెమోక్రాటిక్ పార్టీ"గా ప్రతిపక్ష స్థానాన్ని ఆక్రమించనుండటం పేర్కొనదగిన విశేషం.

ఈపార్టీబలం ఇప్పుడుఇరువది అసెంబ్లీసమావేశం ప్రారంభమయ్యేలోగా మరికొందరు దీనిలో చేరగల అవకాశములు ఉన్నాయి- రాష్ట్ర బడ్జెటు ఈ నెల 20వ తేదీన ప్రతిపాదింపబడుతుంది. అసెంబ్లీ బడ్జెటు సమావేశము ఆరు వారాలపాటు కొనసాగగలదు ఇందు ముఖ్యమైన బిల్లులు పరిశీలనకు రాగలవు భిన్నవాదులు కాంగ్రెసు నుండి విడిపోయినా, అసెంబ్లీలో కాంగ్రెసుకు ఖచ్చితమైన మెజారిటి గలదు ఈ క్రొత్త పార్టీకన్నా కమ్యూనిస్టుపార్టీ బలం అసెంబ్లీలో 87

812 మంది సభ్యులుగల శాసన సభలో వివిధ పార్టీల బలాబలాలు ఇలా వున్నాయి

కాంగ్రెస్ (భిన్నవాదులు కలుపుకొని) 215, కమ్యూనిస్టులు 87, సోషలిస్టులు 16 సోషలిస్టుపార్టీ 15, స్వతంత్రులు గ్రూపు 9, ఇతర స్వతంత్రులు 7, ప్రజాసోషలిస్టుపార్టీ 1, ఆంధ్ర ప్రజాపార్టీ 1 ఒక స్థానము ఖాళీగాఉన్నది

కాలువనీటి వివాదంపై ఉన్నతాధికారుల సమావేశం

లాహోరు, ఫిబ్రవరి 15

పాకిస్తాన్ అధ్యక్షుడు జనరల్ అయూబ్‌ఖాన్ అధ్యక్షతలో జరిగిన ఉన్నతాధికార సమావేశంలో భారత, పాకిస్తాన్ దేశాల మధ్య గల కాలువ నీటి తగాయిదా పరిశీలించబడింది.

మిలటరీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత తొలిసారిగా జరిగిన యీ సమావేశంలో తూర్పు, పశ్చిమ పాకిస్తాన్ గవర్నర్లు, కేంద్ర ప్రభుత్వ మంత్రులు మార్షల్ లా అడ్మినిస్ట్రేటర్లు, యితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రస్తుత పరిస్థితి సమీక్షించబడిందనీ వివిధ పరిపాలనా సమస్యలు చర్చించబడినవనీ 9గంటల చర్చలఅనంతరంఒక ప్రకటన జారీ చేయబడింది

.....

డల్లెస్‌కు కేన్సర్

వాషింగ్టన్, ఫిబ్రవరి 16

అమెరికా విదేశాంగ మంత్రి డల్లెస్‌కు కేన్సర్ (రాచపుండు) ఉన్నదనీ, చికిత్సలోరకే ఆయన నెలవు పొడిగించబడిందనీ అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్ ప్రకటించారు

వాల్టర్ రీడ్ ఆసుపత్రికివెళ్ళి డల్లెస్‌ను కలిసిన తరువాత ఐసెన్‌హోవర్ యీ ప్రకటన చేశారు

డల్లెస్‌కు కేన్సర్ వ్యాధికి ఆపరేషన్ గాక రేడియోషన్ చికిత్స చేస్తారట.

జాతీయ హాకీ ఛాంపియన్‌షిప్పు పోటీ

గోషామహల్ స్టేడియంలో ఏర్పాట్లు

హైదరాబాద్, ఫిబ్ర 15

ఫిబ్రవరి 25వ యిక్కడ ప్రారంభం కానున్న 24వ జాతీయ హాకీ ఛాంపియన్‌షిప్ పోటీకి గోషామహల్ పోలీసు స్టేడియంలో చురుగ్గాఏర్పాట్లు జరుగుతున్నవి–టోర్నమెంటు స్థలిగా హైదరాబాద్ ఎన్నుకోబడటం గత ఐదేండ్లలో యిది రెండోసారి-

....—

ఆంధ్రప్రదేశ్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా

ఇ రామచంద్రమూర్తి ఆ స్థానంలో నియమింపబడిన తేదీ అవగా నవంబర్ 1 వ తేదీ 1957 నుండి వాల్గు సంవత్సరముల కాలమునకు ధ్రువపరచబడినారు.

రేపల్లెలో 9వతేదీన జరిగిన కవిసమ్మేళనం శ్రీ నోరి నరసింహశాస్త్రి పన్నాలసభా దృశ్యం (ఎడమ నుంచి) శ్రీ చామెర పీర వెంకట సత్యనారాయణరావు, శ్రీ నోరి నరసింహశాస్త్రి శ్రీ రాజామాణిక్యారావు వైశంకటి హయగ్రీవరావు శ్రీ ఇసుకపల్లి దక్షిణామూర్తి చిత్రంలో కలరు

కథానిక :

త్యాగం

శ్రీ ఆర్: కె. ప్రసాద్

ఓరేయ్! బిచ్చాలా, ఈ బాబుగారికి ఆస్ట్రేలియా ఆపిల్ పళ్ళు ఓడలను బుట్టలో తేసి ఇవ్వు 'అరి మీకు ఏం కావాలి సార్! బత్తాయి, ద్రాక్ష, ఆరంజ, మామిడి ఆపిల్, నపోటా, కాము, అరటి యేది యివ్వమంటారు' అన్నాడు పళ్ళ యజమాని నాగరాజు చెండో అతన్ని చూస్తూ

"ఏమండీ! సైకిళ్ళిస్తానన్నారూ! ఖులాసాయేనా! దుకాణంలో వ్యాపారం జోరుగా సాగుతున్నట్టుందే అదేమిటి అలా చూస్తున్నారు. నన్ను పుచ్చి పోయానా!" అనేసరికి పళ్ళ యజమాని తెల్లబోతూ చూశాడు

"అతకాదండీ! యెవరైందీ... జన్మన గుర్తుకు రావడంలేదంతే".

"పోనీ, మీరు కొన్నళ్ళ క్రితము 561గా వుండేవారు కదూ!"

"అవును. అయితే! మీరు...

'నేను 805వ లేండి! యింకా దాంగల్ని యెస్కార్టు చేసుకుని వెడుతూన్న పాత 805న! మీరు పెట్టిపుట్టారు. అదృష్ట దేవత మిమ్మల్ని వరించింది" అని బదాబు యిచ్చాడు ముప్టీలో వున్న 805 నంబరు కానిస్టేబిలు. పాత నంబరు విని, నాగరాజు ఆనందపడి రెండు ఆపిల్సు తీసి 805 కిచ్చాడు.

"ఎందుకు సార్, యిప్పుడు మీ ఆపిల్ పళ్లు? ముప్పావలావో, రూపాయోవుంటది. అంతగా కావలిస్తే రెండరిటి పళ్ళివ్వండి ఏదో! ఈ ఊరొచ్చానుగదా అని చూసిపోదామని వచ్చానంతే," అన్నాడు 805, ఆపిల్ పళ్ళను చూస్తూ.

"ఇదిగో చూడండి నాగయ్యా గారూ! పళ్ళ దుకాణం యజమాని నాగరాజు రెండు ఆపిల్ పళ్ళు యిచ్చినంతమాత్రాన వీరవాడు అయిపోడు. ఏదో నాలుగు రాస్తున్నాయికాని, అని ఖర్చు పెట్టక్కర్లేదు. ఎన్నాళ్ళ తర్వాత వచ్చారు మీరు. నా మీద పేరు లేకపోతే నన్ను చూడ్డానికి వచ్చేవారు కారు. కానీయండి" అంటూ ఆపిల్ పండ్లను ముక్కలు చేసి అవచ్చిన కానిస్టేబిలు ముందు వుంచాడు.

'ఇంట్లో అందరూ క్షేమమేనా?' అని అడిగాడు నాగయ్య

"ఆ ఏదో దేవుని దయవల్ల అందరూ బాగానే వున్నారు మాంచి గర్భవతి. ఇప్పటికి ముగ్గురు పిల్లలు"

"దబ్బున్న కార్యకిపుట్టినాళ్ళకి వ్యాధి లేదు లేండి ఏదో మాబోంట్లకైతే కష్టమేగాని"

"ఏదో లక్ష్మీకటాక్షం వ్యాపారం బాగానే సాగుతూంది. అయినా అప్పట్లో మీరందరూ నన్ను కెళ్ళి కగ ఎంతగా అడ్డం చెప్పారు. ఏదో ధైర్యంచేసి రాజీనామా యిచ్చినందుకు నష్టేట మునగకుండా ఈదుకొస్తున్నాను. ఇంతకూ మీరీవూరికి ఏం పనిమీద వచ్చారు. ఖైదీని అప్పగించేందుకేనా!"

"అవును. మీ గురించి అదగ్గా ఇక్కడే పళ్ళదుకాణంలో ఉంటున్నారని తెలిసింది. ఏదో చిన్నవాటి స్నేహంగదా, చూసి పోదామని వచ్చాను" అన్నాడు 805వ నంబరు నాగయ్య.

"అయితే మీకు అసలుకథ తెలియక్కన్నమాట. ఆ రైటరు వున్నాడు చూడండి. వాడిపేరు...రంగయ్య వాడివల్లే నేనిలా రాజీనామా ఇవ్వాల్సి వచ్చింది. లేకపోయినట్లయితే ఇప్పుడు మీతోకూడా నేను ఎస్కార్టువచ్చుండే వాడిని"

"నాకు ఏం తెలియదు సార్ అప్పుడు నేనులీవులో వెళ్ళానుగదా! లీవుమీద వచ్చిన తర్వాత అందరూ ఏమేమో అనుకునేవారు. కాని అందులో ఎంత నిజమో, ఎంత అబద్ధమో నాకు తెలియదు"

"మీరు లీవులో వెళ్ళారా! అది సంగతి అయినా పదేళ్లనాటి విషయం ఇప్పుడు జరిగినట్టుంది కొందరికి కష్టాలువస్తే నష్టం కలుగుతుంది. కాని నాకు వచ్చిన కష్టాలు నన్ను నుంచి మార్గాన వేళాయ రోజా గడుటలకొద్దీ ఎండలో బీట్ తిరిగే కానిస్టేబిలు నాగరాజు ఇలా దుకాణంలో కూర్చుని రోజుకు కనీసం పది రూపాయలు సంపాదించాలంటే అది జరిగే విషయమేనా అయినా నాకథ విచిత్రమైంది లేండి ఓరేయ్, బిచ్చాలూ! ఉడిపిఅయ్యర్ హోటలు కెళ్ళి ఒక స్వీటు, కారం, స్ట్రాంగ్ కాఫీ పటా, ఇలారా! నాగయ్యా! ఈ కుర్చీలో కూర్చో"అంటూ కుర్చీ చూపించాడు.

ఖైదీతో ఎస్కార్టు వచ్చిన నాగయ్యకి తనకు జరిగిన అదృష్టము తలచుకునేసరికి ఆశ్చర్యం వేసింది. పోలీసు ఉద్యోగం కన్నా, పళ్ళ యజమానిగా ఉండటం యెంతో హాయిగావుందనిపించి తనకి. స్వేచ్ఛ, దబ్బుగారవంతిస్తివున్నాయి ఒకప్పటి తన తోటి ఉద్యోగి నాగరాజుకి. కాని ఆనాటినుంచి ఈనాటి వరకు ఎస్కార్టు జవానుగానే ఉన్నాడుతాను.

* * * *

రోడ్డులోఉన్న పళ్ళ గంపను చూసేసరికి ఒక్క ముండుకొచ్చింది నాగరాజుకి రోడ్డులో పెట్టిన పళ్ళ దుకాణాలన్నిటిని యెత్తివేయమని తను అప్పుడే హెచ్చరిక చేశాడు. పోలీసు ట్రాఫిక్ వాన్ కూడా వచ్చి హెచ్చరిక చేసింది. మంత్రిగారు అటువైపుగా వస్తున్నందువల్ల రోడ్డు పైనవున్న దుకాణాలను కట్టివేయమని ఇన్స్పెక్టర్ ఆజ్ఞాపించాడు. ఆరోజు తను బీటు కానిస్టేబిలు. అందుకే నాగరాజు అందరిని దుకాణాలు కట్టివేయమని చెప్పాడు. చెప్పి అర్ధగంట అయినా, యీ పళ్ళావిడ పళ్ళ బుట్ట తీయకపోయేసరికి నాగరాజుకు కోపము వచ్చింది

అవిడనే అడిగితే అసలు విషయము తెలుస్తుందని దగ్గరికెళ్ళాడు ఆ పళ్ళమ్మికి వయస్సు ఇరవై ఐదుంటాయి. చక్కని కళ్ళు. తీర్చి దిద్దిన ముక్కు. దొండపండులాంటి పెదవులు అవిడను అందగత్తెగా చూపుతున్నాయి. కాని చాయ లేత బంగారు రంగులో మెరుస్తూంది తన నల్లని శిరోజాల్ని చక్కగా అడ వేసి చుట్ట చుట్టింది ఆ అమ్మాయి.

అవిడను చూసిన తర్వాత విషయం చెప్పాలో అర్థం కాలేదు నాగరాజుకి. మామిడి పళ్ళ గంప నిండావున్నయ్ ముంచి రకం పళ్ళ ముందు కూర్చున్న పళ్ళమ్మి పళ్ళకు నేనే తీకిపోను అన్నట్టుగా వుంది.

"మాదమ్మా! నీకు చెయికుంటే అర్థం కాలేదా! ఏమిటది!" అని అడిగాడు నాగరాజు ఆమెను ద్వేషిస్తూ.

"మామిడి పళ్ళయ్యా, మంచి రకం! మీ మనసన్న వచ్చినట్టుగా కాస్త ఇప్పించండి దది చూస్తారా!" ఖంగుమంది ఆ అమ్మాయి కంఠం

మామిడిపండు తీపి దేవుడెరుగు కాని, ప్రత్యక్షంగావున్న ఆఅమ్మాయి మాటల్లోవున్న తియ్యదనం నాగరాజును చిత్తు చేసింది ఆ అమ్మాయి అమాయికంగానే మాటాడుతుందా లేక తన కొచ్చరిక తెలిసుండీ, యిలా యెగతాళిగా అంటుందా అని ఆలోచిస్తూ నాగరాజు యిలా అనుకున్నాడు. 'డ్యూటీ అంటే డ్యూటీయే అమ్మాయ్. బాగుంది కదా అనో లేక పళ్ళ రుచిగాఉన్నాయనో చూసినట్టయితే మంత్రిగారి కాదు రానే వస్తుంది. తనకు పనిష్మెంట్ తప్పదు. అందుకని, ముందు ఆ అమ్మాయిని ఇక్కడి నుంచి లేపాలి"

"చూడు! నీతో ఆటలాడేందుకు నాకు తీరిక లేదు తెలుసా" అన్నాడు ఆ అమ్మాయిని చూస్తూ

"తెలుసయ్యా తెలుసు. నేను అందుకే పళ్ళమ్ముకున్నాను. పూలు అమ్ముతున్నట్టయితే, పూలబంతులు ఆడేవాడివేమో!" అంది పెళసరిగా.

అలక్ష్యం చేసే ధోరణిలో అన్న యీ మాటలు విసినరికి నాగరాజుకు కొద్దిగా కోపం వచ్చిందనే చెప్పాలి పేరొకసారయితే తన సంగతి చూపించేవాడు. కాని యీ పళ్ళదు మంత్రిగారికోసమని నలుగురు నిలుచున్నారు. అందరి ముందు అనవసరంగా రసాభాస చేసేందుకు యిష్టంలేక యిలా అన్నాడు:

"ఇదుగో! చూడమ్మా యీ! నీ పేరేమిటి?"

నింపాదిగా తమలపాకులకు సున్నం రాస్తూ, తన కళ్ళనొయ్యారంగా అతని వైపు త్రిప్పి చూసింది. ఆ చూపుకు తొణకకుండా గంభీరంగా చూశాడు నాగరాజు.

"ఈరోజు పేరేమిటో చెప్పి అమ్మాయ్!"

"మూడలక్ష్మి మనుమరాలు"

"నా దగ్గర ఆటలాడకు పిల్లా నెత్తినా నోరి, లేవట్టయితే నీ పళ్ళ గంపను ముని సిపాలిటీ లారీలో పారేస్తాను జాగ్రత్త!"

"అబ్బో! నాగంపనుతాకితే చూడాలి తమరు అందరిలా భయపడి పారిపోయేదాన్ని కాదు"

"మరి రోడ్డుమీద గంపను పెట్టుకున్న ఉంటే తీసుకుంటారనుకున్నానా నేను పెడితే శిక్షతప్పదు. చూడబోతే కొత్తదానిలాగున్నావే"

"బాలమ్మ నాగరాజు మాటలు లక్ష్యపెట్టలేదు పైటను తీసివేసుకుంటూ గంపలోవున్న పండ్లను తీర్చి నట్టుగా పేర్చింది.

ఇంతలో దూరంగా లారీవస్తున్న చప్పుడయింది.

"ఇదిగో చూడు పిల్లా! నా విషయం నీకు తెలిదల్లేవుంది డ్యూటీ అంటే డ్యూటీయే ఇక్కడ గంప పెట్టినందుకు నేను కేసు పెట్టితీరుతా. ఇప్పుడైనా తీశావా! పళ్ళబుట్టను మిగిలించుకుంటావు లేదూ దాన్ని కూడా లారీలోకి విసిరేయగలను వినవనుకున్నానో"

"ఏందయ్యోవ్! దర్బారు చేస్తున్నావ్. నన్నిక్కడపెట్టుకుని అలన్నే చెప్పాడు. ఎవరు వచ్చినా తీయ నక్కరలేదన్నాడు"

"ఎవరమ్మా అతను నడి వీధిలో గంపపెట్టుకుంది"

"అదుగోమాదు అక్కడ వీధి కొనలోనిల్చున్నాడే రైటరు అతను"

నాగరాజు అవిడ చూపిన వైపు చూశాడు. అల్లంత దూరములో నిల్చున్న రైటర్ రంగయ్య అవిడను పదిలేయ్" అన్నట్టు సంజ్ఞ చేశాడు. విడిచిపెట్టాలంటే తనే చేయవచ్చు అందుకు రంగయ్య పర్మిషన్ అనవసరం. కాని ఇంతసేపూ బాదులాడి ఇప్పుడు విడిచిపెడ్తే కేవలం రంగయ్యకు భయపడినట్టుంటుంది. అతర్వాత తన్ను జుకుట్టరీ అమ్మే వాళ్ళు అని అనుకున్నాడతను

"నేను ఇంకొకరిమాట వినేవాడిని కాను నీవిక్కడ పళ్ళమ్ముకున్నందుకు నీమీద కేసు తప్పదు పేరు చెప్పియ్ ఇదిగో ఇప్పుడే చెప్పుతున్నా నేనుమళ్ళీ వచ్చేసరికి ఇక్కడే వున్నావూ! నీకు పళ్ళగంపకూడా దక్కదు" అంటూ అక్కడినుంచి బయలుదేరాడు

బాలమ్మ వెనక్కిచూపులకు తొణకలేదు ధైర్యంగా అక్కడే కూర్చుంది

అలుకెని వెళ్ళిన నాగరాజు తిరిగి వచ్చాడు. బాలమ్మ కదలకుండా అలాగనే కూర్చుంది

"అయితే నీవు చెప్పవన్న మాట సరే చూద్దువుగాని"అంటూ అక్కడ వున్న కళ్ళీ దుకాణం కెళ్ళి

"చూడబ్బీ! ఆ పళ్ళమ్ముతున్న అమ్మాయి పేరేమిటో తెలుసా" అని అడిగాడు

"తెలియకేంసార్! ఆ అమ్మాయి పేరు బాలమ్మ"

"అలాగా!"అంటూ బాలమ్మను సమీపించి.

"చూడు బాలమ్మా! నీమీదకేసు యిలే పెట్టేశాను. అదిగో లారీ వస్తూంది అది వచ్చేంతలో గంప యెత్తుకుని వెళ్ళావానరి లేనట్టయితే నీకు తెలుసుగా" అని అన్నాడు నాగరాజు

బాలమ్మ ఉలకలేదు పలకలేదు. ఇంతలో లారీ రానే వచ్చింది.

నాగరాజు పండ్ల గంప యెత్తి లారీలోకి విసిరాడు లారీ వెళ్ళి పోయింది. నాగరాజు తన పనిమీద బయలుదేరాడు.

అతను వెళ్ళిన తర్వాత కొంత సేపటికి రంగయ్య వచ్చాడు. వస్తూనే బాలమ్మనుచూసి

"అన్నంత పని చేశాడన్నమాట రోడ్డుమీద అమ్మినే తప్పే అనుకోకాని అమ్మినంత మాత్రాన కేసు పెట్టిందాకాలక పండ్లుకూడా లారీలో పారేశాడే పాపాత్ముడు అమాయికురాలే అనికూడా లేదువాడికి"

"నష్టమేముందికాని ఇంటికిపోతే అవ్వ తిడుతుంది అంతే" అని జవాబిచ్చింది బాలమ్మ.

బాలమ్మ ఇంటివైపు చారితీసింది.

2

పదిహేను రోజులు గడిచాయి.

"ఏరా నాయనా! అదోకలగ వున్నావ్? అని అడిగింది నాగరాజు నాయనమ్మ నాగరాజు తల్లీ తండ్రీ లేరు. ఒక్క నాయనమ్మ మాత్రం ఉంది

"ఈరోజు బాగుందా ఒకటి వుంది నాయనమ్మా. దానికోసము ఒక అబద్ధం చెప్పాలి" అన్నాడు నాగరాజు.

"వాయిదా అంటే జ్ఞాపకము వచ్చిందిరా అబ్బాయి. ఇందాక పండ్లమ్ముతుంది చూడు. బాలమ్మ ఆ మనవళ్ళి వచ్చింది. పది రోజుల క్రితం ఒంట్లో బాగాలేకపోతే తన మనుమరాల్ని పళ్ళవ్వేందుకు పంపిందట ఆ పిల్లని, రోడ్లో గంప పెట్టినందుకు నీవు కేసు పెట్టావుట ఈరోజు వాయిదాటగా!' '

"అవును. అయితే!"

"వయస్సు వచ్చిన పిల్ల దాన్ని కోర్టుకు యెక్కించటం యిష్టంలేదు బాలమ్మకు. అందుకు తన వస్తాను అంది తన పేరు కూడా బాలమ్మేగా. అందుకు నిన్ను సహాయం చేయమంది"

దానికేంలే చేస్తే పోయింది. అసలు ఆరోజు ఆ అమ్మాయి పెట్టునరి చేయకపోతే నేను కేసు పెట్టేవాడినేకాదు పైగా రంగయ్య ఆనరాతో నన్ను లక్ష్యపెట్టలేదు అందుకే కేసు పెట్టాను"

ఆతర్వాత కోర్టులో కూడా మునలిదానిపైనే తను కేసు పెట్టాడనిన్నీ, రోడ్డుపైన మంత్రిగారు వస్తున్న రోజున యెంత చెప్పినా వినకుండా పళ్ళ గంప పెట్టుకుందని చెప్పాడు నాగరాజు

మేజిస్ట్రేటు అడగ్గా బాలమ్మ ఒప్పుకుంది. మేజిస్ట్రేటు నాలుగు రూపాయలు జరిమానా విధించాడు.

ఇంతలో మేజిస్ట్రేటు పేర ఒక ఆకాశరామన్న ఉత్తరం వచ్చింది అది చదివి, నాగరాజుతో ఇలా అన్నారు మేజిస్ట్రేటు.

"చూడయ్యా! నాగరాజు, నీవు కేసు పెట్టింది ఆబాలమ్మపై కాదట ఈ మునలిదాని మనమరాలు మరో బాలమ్మ వుందిట. దానిపై కేసు పెట్టావనీ, యిప్పుడు యీ మునలిదే నిరము చేసినట్టు అబద్ధం చెపుతున్నావని నాకెవరో ఆకాశరామన్న ఉత్తరం వ్రాశారు అయితే ఈ ఉత్తరము ఆధారంగా నేను నిన్ను ప్రశ్నించుకోదలచుకో లేదు ఫిర్యాదు చేసినవాడెవడో తెలిస్తేకదా, నేనేం చేయలేను. అయినా, జాగ్రత్తగా ఉండు. నీకెవరో విరోధులున్నట్టున్నారు" అని హెచ్చరించారు

మేజిస్ట్రేటుగారి హెచ్చరి విన్న బాలమ్మన్న, తనకు సహాయము చేయబోయిన నాగరాజు మీద ఎవరిలా చేశారా అని ఆశ్చర్యపోయింది

"చూశావా! అవ్వా! ఎవరో పెద్దవ నేను పట్టింది నిన్ను కాదనీ, నీ మనుమరాలినని ఆకాశరామన్న ఉత్తరం వ్రాశాడు మేజిస్ట్రేటు దుంపతెగ కాబట్టి సరిపోయింది కాని, లేకపోతే ఉద్యోగానికి ఎసరువచ్చు" అని చెప్పాడు నాగరాజు అవ్వతో

"అవును నాయనా! రోజులు బాగాలేవు జాగ్రత్తగా మసలుకో" అంటూ ఇంటి దారిపట్టింది బాలమ్మన్న

ఇంటికి వెళ్ళిన తర్వాత తన మనుమరాలితో నాగరాజుకు వచ్చిన ఆకాశరామన్న ఉత్తరం గురించి చెప్పి,

"ఆ నాకు తెలుసు ఆ ఉత్తరం యెవరు వ్రాసింది" అని అంటున్నంతలో అక్కడికి రైటర్ రంగయ్య వచ్చాడు.

"రా నాయనా, ఏం! ఈ నడుమంతా వచ్చావ్" అని అడిగింది మునలిమ్మ.

"ఎంత పైన చేశారబ్బా!" అని అడిగాడు రంగయ్య.

"నాలుగు రూపాయలు"

"నీకుకూడా పోలీసు ఉద్యోగం చేయడమే. ఆ పైన లేకుండ చేయకూడదు దౌర్భాగ్యుడు" అని రంగయ్య అన్నాడు.

నలిది అప్పుడే కోర్టునుంచి వచ్చివుంటుందని అనుకోలేదు రంగయ్య. ఆరోజు పళ్ళ బారీలో గిరాటు వేసిన తర్వాత నాగరాజు మీద ఎలా పగ తీర్చుకోవాలా అని ఉబలాటుపడుతున్న బాలమ్మతో స్నేహంచేసి మార్గాలు చెప్పేందుకు అప్పుడప్పుడు వస్తున్నాడు రంగయ్య ఈ నడుమయాన్ని సద్వినియోగాన్ని చేసుకుని ఈ రంగుల చిలుకనిరాగైనా తనదిగా చేసుకోవాలని ప్రయత్నిస్తున్నాడతను. అప్పుడే ఒక ప్లానువేయడం అది పారకపోవడం జరిగింది. ఈరోజుకూడా రంగయ్య పూలు, టిఫిన్ తోనహా బాబుకయ్యాడు మరో పథకం వేయడానికి కాని మునలిది అంతకు ముందుగానే వచ్చిపుండడంతో అతను నిరాశాపూరితుడయ్యాడు.

"అంతటితోమేలు. నాకు సహాయం చేయబోయినందుకు అయిన శరీరగంతో అభివృద్ధిచెంది ముడి సరుకులు, విడిభాగాలు, యితర పరికరాల వాడకం పెరిగిపోయి నందునా ఈఇక్కట్లు ఎదురైనాయి

అనేక రకాల క్రొత్త వస్తువులు 1958 లో భారతదేశంలో తొలి సారిగా వృత్తి కావడమే భారత పరిశ్రమల పురోగతికి ప్రత్యక్ష నిదర్శనం. వీటిలోకొన్ని భారీ పరిశ్రమలకు పనికివచ్చే కట్టుయంత్రాలు, జిగ్‌జాగ్ మెషీన్లు కాంక్రీటు వైబ్రేటర్లు, గేర్‌కట్టర్లు, బాట్స్, కైలింజను బాయిలర్ల గొట్టాలు, ఎలక్ట్రిక్ హారన్‌లు, మోటారుకార్లనిడిభాగాలు, డైనమోలు, పెట్రోలు ఇంజన్‌లు, కిరోసిన్ ఇంజన్‌లు, క్రొత్తరకండీజిల్ ఇంజన్‌లు, గ్లయిడర్లు, మెర్క్యురీ పేపర్‌లాంపులు క్రొత్తగా వృత్తి అయిన రసాయనికాలలో ఈకిందివి సోడియం ఫెర్‌క్రోటేటు, ఎలెక్ట్రో ప్లేటింగు లవణాలు, మైకాయిటుకలు మేలురకం పోస్టర్ కాగితాలు బ్యాంకు పేపరు, ఆఫ్‌సెట్ పేపరు.

ప్రభుత్వ రంగం ప్రాజెక్టులు

ప్రభుత్వ రంగంలోని ప్రాజెక్టులకు సంబంధించినంతవరకూ ఈసంవత్సరం పముఖవిజయాలను సాధించి పెట్టింది, భోపాల్‌లో భారీవిద్యుత్పరికరాల ప్రాజెక్టు అనుకున్నదానికంటె ముందుగానే ఉత్పత్తులను ప్రారంభించడానికి వీలుగా కొన్ని మార్పులు చేశారు. ద్వితీయ ప్రణాళికా కాలంలో ఈ ప్రాజెక్టుకవసరమైన విదేశమారకాన్ని సమకూర్చడానికి ప్రాజెక్టుకు సంబంధించిన బిటిమ సలహా సంస్థతో ఏర్పాట్లు జరిగాయి

బీహారులోని రాంచిలో కొలిమి యంత్రాగారాన్ని నెలకొల్పడానికి చెకోస్లోవేకియాతో ఒప్పందం చేసుకున్నారు. అక్కడికి చేరువలో రష్యా సహకారంతో నెలకొల్పనున్న భారీయంత్రాల ఫ్యాక్టరీ అవసరాలను యిది తీర్చగలదు భారీ యంత్రాల ఫ్యాక్టరీ దృష్ట్యా క్రొత్తపరికరాల రాజు ఫ్యాక్టరీ, బొగ్గుగనుల యంత్రాల ఫ్యాక్టరీలను నెలకొల్పడానికి సవివరమైన ప్రాజెక్టు నివేదికలను తయారుచేసేందుకు రష్యాతో ఒక ఒప్పందం చేసుకున్నారు

సింద్రీ ఫ్యాక్టరీ విస్తరణ కార్యక్రమం దాదాపు పూర్తయింది

నాంగల్ రసాయనిక ఎరువులు, హెవీవాటర్ ప్రాజెక్టు క్రమవసరమైయ్యాత్ర పరికరాలకొరకు ఆర్డర్లు పంపారు ఫ్యాక్టరీ నిర్మాణక్రమం ప్రారంభమైంది.

పింప్రీలోని పెన్సిలిన్ ఫ్యాక్టరీ అమెరికా లోడ్పాటుతో విస్తరింపచేయడానికి ప్రణాళికలు పూర్తయినాయి ఒక రక్షణ ప్రవీణులదళం

రతదేశానికివచ్చి బిడు కొవధాల ఫ్యాక్టరీల స్థాపనకు సంబంధించిన నివేదికను తయారు చేసింది

చిన్నతరహా పరిశ్రమల సత్వర పురోభివృద్ధి

గడచిన కొలది సంవత్సరాలుగా చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికి ప్రత్యేకశ్రద్ధ వహిస్తున్నారు ఈసంవత్సరంలో ఈ పరిశ్రమలు చెప్పుకోదగ్గ అభివృద్ధిని సాధించాయనే చెప్పాలి. ముడినరుకులను దేశంలో విర్చడిన గిరాకీనిచూస్తే ఈరంగంలో సాధించిన అభివృద్ధి వ్యక్తమవుతుంది.

అవుళి పరిశ్రమలు మినహాగా ఇతర పెద్ద పరిశ్రమలన్నీ బాగా అభివృద్ధి చెందాయి. ఈ సంవత్సరంలో సుమారు 64లక్షల టన్నుల సిమెంటు ఉత్పత్తయిందని అందనా ఇది గత సంవత్సరపు ఉత్పత్తికంటె 8 లక్షల టన్నులు యెక్కువ. బొగ్గు ఉత్పత్తి యీ సంవత్సరం నాల్గున్నర కోట్ల టన్నులకు పెరిగింది గత సంవత్సరము ఉత్పత్తి 4 కోట్ల 35 లక్షల టన్నులు. ఉక్కు ఉత్పత్తి గత సంవత్సరపు 134 కోట్ల 70 లక్షల టన్నుల కంటె హెచ్చింది. ఈ సంవత్సరము సుమారు రెండున్నర లక్షల టన్నుల కాగితం ఉత్పత్తి అయింది ఇది క్రిందటేటికంటె 40,000 టన్నులు యెక్కువ

వస్త్రపు మిల్లుల ఉత్పత్తి యీ సంవత్సరం 40 కోట్ల గజాలు తగ్గినా, చేనేత వస్త్రాల ఉత్పత్తి పెరిగినందున వాడకంచార్లకు ఎట్టి యిబ్బందీ కలుగలేదు. క్రిందటేడు 531 కోట్ల 70 లక్షల గజాల వస్త్రము లుత్పత్తి అయాయి. వస్త్రపు మిల్లులలో ఉత్పత్తి తగ్గడానికి మూలక వస్త్రాల అధికోత్పత్తిని అరికట్టడం ఒక కారణం. ఫలితంగా వాడకంచార్లకవసరమైన రకాలనే మిల్లులు ఉత్పత్తి చేస్తాయి ఖద్దరు, అంబర్ చరఖా పరిశ్రమలద్వారా కూడా హెచ్చు వస్త్రాలు లభ్యము అయినాయి

సైకిళ్ళు, యంత్రాల ఉత్పత్తి పెరుగుదల

తేలిక ఇంజనీరింగు పనిముట్ల పరిశ్రమ, యంత్రాల పరిశ్రమలు యిబ్బందులకు గురైనా, ముందుకు సాగుతూనేవున్నాయి. సైకిళ్ళ ఉత్పత్తి యీ సంవత్సరంలో 10 లక్షల సంఖ్యను చేరుకుంది ఇది క్రిందటేడు ఉత్పత్తికంటె సుమారు 25 వంతులు యెక్కువ. అనేక యితర పరిశ్రమల విషయములో వలెనే చిన్న కార్ఖానాలు ఉత్పత్తి చేసిన సంఖ్య చేరలేదు కుట్టు యంత్రాలు 2,11,000 ఉత్పత్తి అయినాయి. ఇవి గత సంవత్సరము కంటె 43,400 యెక్కువ. రేజరు బ్లేడుల ఉత్పత్తి 34 కోట్లకు పెరిగింది. లోగడ సంవత్సరపు ఉత్పత్తి కంటె యిది 35 లక్షలు యెక్కువ సుమారు 24 లక్షల బాల్‌బేరింగులు ఉత్పత్తి అయినాయి.

టైపురైటర్ యంత్రాలు, డూప్లికేటర్లు, యంత్రపు సుత్తులు, కార్బన్ కాగితాలు అధికంగా ఉత్పత్తి అయాయి. రైలు బోగీల ఉత్పత్తి సంఖ్య 16,500 కు పెరిగింది. ముడి సరుకుల కొరత వల్ల కొయ్య సరుకులు, లోహాలను అతకడానికి ఉపయోగించే ఎలక్ట్రోడుల పరిశ్రమలో ఉత్పత్తులు కొంత దెబ్బ తిన్నాయి

ఉసురుతి నిర్బంధాలను కొత్తదిని తట్టుకుంటూ, దేశీయ ఉత్పత్తులను పెంపొందించాలనే లక్ష్యంతో జరిగిన కృషి ఫలితంగా యంత్రపు పనిముట్ల ఉత్పత్తి నూటికి 50వంతులు పెరిగింది. వీటి విలువ యీ సంవత్సరంలో 3 55 కోట్ల రూపాయలకు పెరిగింది. జనపనార మిల్లుల యంత్రాలు, తేయాకు పరిశ్రమకు అవసరమైన యంత్ర పరికరాల ఉత్పత్తి పెరిగింది.

డీసెల్ ఇంజన్ల ఉత్పత్తి సుమారు నూటికి 40 వంతులు పెరిగింది. క్రిందటేడు 20,250 డీసెల్ ఇంజన్లు ఉత్పత్తి కాగా యీ సంవత్సరము 27 413 ఉత్పత్తి అయాయి. విద్యుచ్ఛక్తితో పనిచేసే పంపులసంఖ్య 12,000 పెరిగి 76 000 అయింది. మోటారుకార్ల ఉత్పత్తి మాత్రము దెబ్బ తిన్నది. విడి భాగాల దిగుమతికి నరిపోయిన విదేశ మారకపు ద్రవ్యం లభించనందునా, ఒక ఫ్యాక్టరీలో దీర్ఘకాలం కార్మిక వివాదము సంభవించడంవల్లా మోటారుకార్ల ఉత్పత్తి 33,058 నుంచి యీ సంవత్సరం 25,805కు తగ్గింది.

విద్యుచ్ఛక్తి పరిశ్రమలు

విద్యుచ్ఛక్తి పరిశ్రమలలోవిద్యుత్ పంపుల ఉత్పత్తి క్రిందటేటికంటె ఒక లక్షపెరిగి 6.35 లక్షలయింది. విద్యుత్తుదీపాల పరిశ్రమలాంటివి కొన్ని దెబ్బతిన్నాయి ఎలక్ట్రిక్ మోటార్ల ఉత్పత్తి నూటికి 35 వంతులు పెరిగింది. ట్రాన్సుఫార్మర్ల ఉత్పత్తి కొద్దిగా తగ్గింది.

రసాయనికపరిశ్రమలలో కాస్టిక్ సోడా, గంధకిరాబులం, క్లోరిన్, సూపర్ ఫాస్ఫేట్ల ఉత్పత్తి పెరిగింది. గాజుసామగ్రి, వేడికి పగలని గాజు సామగ్రి ఉత్పత్తిపెరిగింది. వాడకం దార్ల వస్తువులైన సిగరెట్లు, సబ్బులు, బూట్లు, కాలిజోళ్ళు, పెన్సిళ్ళు, హెచ్చుమొత్తాలలోసిద్ధంగావున్నాయి.

ఈ వ్యాసంలో పేర్కొన్న ఉత్పత్తులకు సంబంధించిన అంకెలు 1958వ సంవత్సరం హెచ్చుభాగములోని సినలు ఉత్పత్తులు, మిగిలిన కాలములోని ఉత్పత్తుల అంచనాలు ఆధారముగా తయారు చేశారు.

భారత దేశంలో పరిశ్రమల సర్వతోముఖాభివృద్ధి

విస్తృతంగా ఉత్పత్తుల పెంపుదల

న్యూఢిల్లీలో, డిసెంబరు నెల చివరలో, ఒకరోజు సాయంత్రం కొంతమంది రైతులు "ఇండియా-1958" జాతీయ ప్రదర్శనాన్ని చూచి బయటికి వస్తున్నారు. వారి ముఖాలలో ఒక విధమైన సంతృప్తీ, విజయ గర్వము తాండవిస్తున్నాయి. దినదిన ప్రవర్ధమానమౌతున్న భారత పరిశ్రమల శక్తి సామర్థ్యాలను వారు కళ్ళారా చూచి, మనసారా ఆనందించారు. అక్కడి దృశ్యాలు వారి మనస్సులలో గాఢంగా నాటుకుపోయాయి. భారతదేశ పారిశ్రామిక కృషిని గురించిన సమాచారాన్ని పత్రికా ముఖంగా తెలుసుకునేకంటె, ఈ ప్రగతి ప్రదర్శనాన్ని ప్రత్యక్షంగా చూడడము వల్ల ఆత్మవిశ్వాసం, నూతోత్సాహం వారిలో పొంగి పరవళ్లు త్రొక్కుతున్నాయి.

గడచిన సంవత్సరంలో జరిగిన కృషిని ఒకసారి సింహావలోకనము చేసుకుంటే, దేశంలోని పరిశ్రమలు నలకడగా ముందుకు సాగుతూ, గత సంవత్సరాల విజయాలను సుసంఘటితపరుచుకుంటూ, అనేక సాధక బాధకాలను తట్టుకుని అభివృద్ధి చెందుతున్నట్లు స్పష్టపడుతుంది ఒకప్పుడు మోడటికే మోసము వస్తుందేమోనన్న భయంకూడా కలిగింది.

పాత సంవత్సరం విదేశ మారకపు ద్రవ్యం కొరతతో ప్రారంభమైంది. ఇప్పటికీ యీ తరుగుత్వరత్వరగా పెరిగిపోతూవెళ్ళుతుంది ఈ కారణంగా దిగుమతులపై తీవ్రమైన ఆంక్షలు అవసరమయినాయి లోగడ సంవత్సరాలలో ఈ పరిమితులు వాడకంచార్ల వస్తువుల దిగుమతికి మాత్రమే వుండేది కాని 1958 లో పరిశ్రమలకు ప్రాణవదమయిన పారిశ్రామిక ముడిసరుకుల దిగుమతిపైకూడా ఆంక్షలు విధించవల్సివచ్చింది ఆ సంవత్సరం పూర్తి ముందుకు సాగిన తర్వాత దిగుమతుల నిషేధం మరింత తీవ్రం కావలసి రావడంతో పరిస్థితి బాగా జగన్నాథ్లిల్లింది అయితే చివర భాగములో పరిస్థితి కొంత చక్కబడినందున ముడిసరుకుల దిగుమతి నిషేధ ప్రమాదం తప్పింది.

అవరోధాల అధిగమనం

ఇట్టి విషమ పరిస్థితులలో సైతం పారిశ్రామిక పురోభివృద్ధి ఆగిపోవడమేగాక అనేక పరిశ్రమలు క్రొత్త పుంతలుత్రొక్కి నరికొత్త విజయాలను సాధించడం అర్థికాభివృద్ధి సాధనంలో ఎట్టి ఇబ్బందులనైనా భారతదేశం తటుకోగలదనడానికి ప్రబల నిదర్శనం లోగడ అనేకసార్లు నొక్కివక్కాణించినట్లు ఈ యిక్కట్లు ఎదురైనాయి. అభివృద్ధి ప్రయత్నాలకు సంబంధించినవి వున్నచోటే కూర్చుంచాలుంటే అసలు వచ్చేదేకాదు.

విదేశ మారకపు కొరతవల్లే అవి సంభవించాయి అనేక పారిశ్రామిక ప్రాజెక్టుల నిర్వహణకృషి ప్రణాళికా కాలంముగ్యంలో కాగా ముందుకు సాగినప్పటికీ పూర్తి కానందునా, లోగడ సంవత్సరాలలో పరిశ్రమలు

మీద ఎవరో గిట్టనివారు ఆకాశరామన్న పుత్తరం వ్రాశారు — నామీద కేసుపెట్టలేదంటూ, పాపం ఆ నాగరాజు చెంపేటెత్తిపోయాడు" అంది మునలమ్మ

అవ్వ ఇలా అంటున్నప్పుడు రంగయ్య ముఖకైఖరి మారినా దాన్ని నేర్పుగా దాచుకున్నాడు. తను తెచ్చిన వస్తువు వృధాఅయినందుకు చింతిస్తూ సెలవు తీ



ప్రజాస్వామ్యానికి పునాది పంచాయతీలు

ప్రతి గ్రామానికి మూడు ప్రాతిపదిక సంస్థలు విధిగా ఉండాలన్నారు శ్రీ నెహ్రూ అందులో పంచాయతీ ఒకటని పదేపదేనొక్కి చెబుతున్నారు నవభారతంలో స్వయంపరిపాలకమైన గ్రామీణ సంస్థలకు ఎంతటి ప్రాధాన్యం ఉన్నదీ దీనిని బట్టి వ్యక్తం కాగలదు

నిజానికి పంచాయతీలు అనేవి ఇండియాకు కొత్తకాదు; అవి అనాదిగుంచి ఈ గడ్డమీద ఉన్నవే కానైతే రాష్ట్ర శాసనసభల చట్టాలద్వారా పంచాయితీలు వెలవడం అనేది బ్రిటిష్ పరిపాలన చివరిదశలోనే జరిగింది వాటి విధులు బాధ్యతలు అదివరకు చాలా పరిమితమై ఉండేవి. దీనికి తోడు అంతఃకలహాలవల్ల వర్గ విభేదాల వల్ల అవి సమర్థంగా సంతృప్తికరంగా పని చేయగల్గేవి కాదు

భారతదేశంలో గ్రామ సమాజానికి పంచాయతీలను పునాదులుగా రూపొందించడానికి సరియైన సమగ్రమైన కృషి ప్రారంభమైంది 1950 లోనే ఆ సంవత్సరంలో రాజ్యాంగంలోని 40వ సూత్రం క్రింద గ్రామ పంచాయతీలను వ్యవస్థీకరించడానికి, స్థానిక పరిపాలనా సంస్థలుగా అవి దక్షతతో వ్యవహరించగలందులకై అనువైన అధికారాలను బాధ్యతలను వారికి దత్తంచేయడానికి,ఒక ఉత్తర్వు జారీ చేయబడింది.

నూతనదృక్పథం

తొలిప్రణాళికలో ఈ నూతనదృక్పథానికి రూపురేఖలు తీర్చిదిద్దడం అయింది గ్రామాభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించడానికి పంచాయతీలే అనువైన సాధనాలని ఆ ప్రణాళికలో పేర్కొనడం అయింది గ్రామాల్లోని వనరుల అభివృద్ధి ఉత్పత్తికనం బంధించిన కొన్ని కార్యక్రమాలను పంచాయతీలకు అప్పగింతపెడుతూ శాసనాలు చేయాలని ఆ ప్రణాళిక సిఫార్సు చేసింది ద్వితీయ ప్రణాళికలో కూడా పంచాయతీలకు గల ప్రాధాన్యాన్ని పునశ్చరణ చేయడం అయింది; అంతేకాదు. ఉత్పత్తి కార్యక్రమాలు, ఆయ వ్యయ అంచనాలు రూపొందించడం, గ్రామ ప్రజలను కూడగట్టి వారిచేత ఉమ్మడి పనులు చేయించడం, ప్రభుత్వంనుండి సహాయం స్వీకరించి గ్రామాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం ఈ మొదలైనవన్నీ పంచాయతీల విధులుగా పేర్కొనడం జరిగింది

ఇది ఇలా ఉండగా సమాజాభివృద్ధి ఉద్యమం ప్రారంభమైంది దీనితో పంచాయతీల ప్రాముఖ్యం పరాకాష్ఠ నందుకున్నది ఉమ్మడి కృషితో గ్రామం యొక్క సత్వతోముఖాభివృద్ధినిసాధించడమే సమాజాభివృద్ధి కార్యక్రమం యొక్క లక్ష్యం. ఈకార్యక్రమంలో పంచాయతీకి ప్రముఖ స్థానం లభించింది సమాజ వికాసానికి అది ప్రధాన సాధనంగా పరిగణించబడుతోంది. ప్రజల ఆకాంక్షలకు ఆశయాలకు అనుగుణంగా గ్రామాలను ఎలా అభివృద్ధి పరచాలో నిర్ణయించి ఆ పథకాలను అమలు జరపడం, స్థానికంగా లభ్యమయేఅంగబలాన్నివనరులను సమీకరించడం, ప్రజలు అందరు అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలోసర్వ శక్తులా సహకరించేటట్టు చూడడం ఇవి పంచాయతీల విధులు ప్రజాప్రతినిధులతో కూడిన పంచాయతీలే ప్రజా కార్యక్రమాలను నిర్వహించడానికి అనువైన సంస్థలని వేరేచెప్పనవసరం లేదు

పంచాయతీల అభివృద్ధి

దేశంలో పంచాయతీల సంఖ్య అంకపాశాలుగా అభివృద్ధి చెందుతోంది. తొలి ప్రణాళిక ప్రారంభమైన నాటి నుంచి నేటివరకు దేశంలో 81,370 కి పైగా కొత్తపంచాయతీలు ఏర్పడ్డాయి 1958 మార్చి 31 నాటికి దేశంలో మొత్తం పంచాయతీల సంఖ్య 1,64,358. అయితే, ఈపంచాయతీలలో సుస్థిరంగా పనిచేసేవీ, అభివృద్ధి కార్యక్రమాలలో తగిన విధంగా తోడ్పడేవీ, నూటికి 60 వంతులకు మించి ఉండవని ఒప్పుకోక తప్పదు బాధ్యతలు పెచ్చుపెరిగిపోవడం, అధికారాలు పరిమితం కావడం, సాధన సంపత్తి సమృద్ధిగా లేకపోవడం, ఈమొదలైన కారణాలవల్ల పంచాయతీల పనికి అవరోధంకల్గుతోంది

పంచాయతీలు గ్రామాభివృద్ధి కార్యక్రమాలను దక్షతతోనిర్వహించేందుకు వీలుగా, పరిపాలనా దృష్ట్యా, అర్థికరీత్యా ఈసంస్థలను బలపరచడానికి చర్యలు తీసుకుంటున్నారు ఇటీవలి వరకు కేంద్రంలోనేమి, అనేక రాష్ట్రాలలోనేమి, పంచాయతీల వ్యవహారాలను గ్రామాభివృద్ధి కార్యక్రమాలను వేర్వేరు మంత్రిత్వశాఖలు లేదా డిపార్టుమెంటులు చూస్తూ ఉండేవి, కేంద్రం ఇటీవల గ్రామపంచాయతీలకుసంబంధించిన వ్యవహారాలను సమాజ వికాస మంత్రిత్వశాఖకు అప్పగించడంతో, కొంత సమన్వయం కుదిరింది.

నవ భారతంలో పంచాయతీలు వహించవలసిన నూతన భూమికి ఎట్టిది అనే విషయమై న్యూఢిల్లీలో క్రిందటి అక్టోబరులో స్థానిక స్వయం పరిపాలన కేంద్ర మండలి చర్చలు జరిపింది

రాష్ట్రాలు తమ పంచాయతీ కార్యక్రమాలను త్వరితంగా రూపొందించి అమలు జరపాలని కనీసం ద్వితీయ ప్రణాళిక అఖరులోగానైనా దేశంలోని అన్ని గ్రామాలకు పంచాయతీలు ఏర్పడాలని ఈ మండలి సిఫార్సు చేసింది

చిన్నచిన్న పంచాయతీలు

దైనందిన వ్యవహారాలలో గ్రామసభలోని ప్రజలు ఒకరితో ఒకరు సన్నిహిత సంబంధాలు ఏర్పరుచుకొని కలసి కట్టుగా పని చేయడానికి వీలుగా పంచాయతీ చిన్నదిగా కుదిమట్టంగా ఉండాలి; సాధారణంగా ఒక్కొక్క గ్రామానికి ఒక్కొక్క పంచాయతీ ఉండాలి.

పోతే అర్థిక సహాయం విషయానికి వస్తే, పంచాయతీలకు భూమి శిస్తులో తగినంత పాలు పంచిపెట్టాలని సంకల్పించారు. ప్రస్తుతం మైసూరు బొంబాయివంటి, కొద్ది రాష్ట్రాలు మాత్రం భూమిశిస్తులో నాలుగో వంతో అంతకు కొంచెం ఎక్కువగానోపంచాయతీలకు కేటాయించాయి కాని అనేక యితర రాష్ట్రాలు ఇంకా- తగినంత మొత్తం కేటాయించ లేదు- తృతీయ ప్రణాళికలో ఇందు నిమిత్తం తగినకేటాయింపులు చేయవలసిందిగా రాష్ట్రాలను కోరడం అయింది బ్లాకు బడ్జెటులోని కేటాయింపులను వివిధ అభివృద్ధి శాఖలు బోర్డుల తాలూకు కేటాయింపులను బ్లాకు స్థాయిలో సమాహరపరచి వాటిని పంచాయతీలద్వారా వినియోగించడం అవుతుంది కొన్ని పన్నులను విధిగాను మరికొన్నిటిని ఐచ్ఛికంగాను విధించ వచ్చునని శాసనం చేస్తారు

పంచాయతీలకు ఎన్నికైన ప్రతినిధులకు తగిన పరిపాలనాను భవం ఉంటే, పంచాయతీలు యింకా ఎక్కువ సమర్థంగా పనిచేయడానికి అవకాశం ఉంటుంది అందుకని, పంచలు, సర్పంచులు,పంచాయతికార్యదర్శులు, పంచాయతీ విస్తరణాధికారులు మొదలైన పంచాయతీ సిబ్బందికి శిక్షణ యివ్వడానికి సమాజవికాస మంత్రిత్వశాఖ వారు ఒక పథకాన్ని తయారు చేస్తున్నారు.

స్వల్పకాలిక శిబిరాలను ఏర్పాటు చేసిగాని లేదా ప్రత్యేక శిక్షణకేంద్రాల ద్వారాగాని ఈ తర్ఫీదు ఇవ్వడం అవుతుంది.

ఉపసంఘాలు

కార్యక్రమాలను రూపొందించడంలోనూ నిర్వహించడంలోను పంచాయతీలకు తోడ్పడడానికి, పంచాయతీ ఉపసంఘాలను ఏర్పాటు చేయాలని సంకల్పించారు వ్యవసాయం గ్రామీణ పరిశ్రమలు ఆరోగ్యంపారిశుద్ధ్యం మొదలైన వివిధ కార్యక్రమాలను ఈ ఉపసంఘాలు నిర్వహిస్తూ ఉంటాయి రైతాంగగోష్ఠులు, మహిళామండలులు యువకమండలుల వంటి ఆయా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గూడా ఈఉపసంఘాలలో సభ్యులుగా ఉంటారు. కార్యక్రమంలోని ఆయా అంశాలకు సంబంధించి ప్రత్యేకానుభవం విజ్ఞానం ఉన్నవ్యక్తులనుగూడా ఈ ఉపసంఘాలలోకి కోఆప్టు చేసుకోడం అవుతుంది.

అధికార వికేంద్రీకరణ

పంచాయతీలను పైన చెప్పిన విధంగా బలపర్చడంతోపాటు, వారికి ఇతోధికాధికారాలను అప్పగింత పెట్టడం అవుతుంది దీనివల్ల పంచాయతీ గ్రామ స్థాయిలో పరిపాలన సాగిస్తూ, సమాజ శ్రేయస్సుకు పాటుపడే సజీవ సంస్థగా రూపొందుతుంది జాతీయ అభివృద్ధి మండలి నిరుడు బల్వంతరాయ్ మెహతా సంఘం సిఫార్సును అనుసరించి, ప్రజాస్వామ్య సూత్రబద్ధంగా అధికారాలను వికేంద్రీకరించే సూత్రాన్ని ఆమోదించడంతో, ఇందుకు నాంది పల్కినట్లయింది అధికారాలనూ పరిపాలనా వ్యవస్థనూ వికేంద్రీకరించాలనీ, స్థానిక ప్రజాప్రతినిధులు వాటిని నిర్వహించాలనీ- బల్వంతరాయ్‌మెహతా సంఘం సూచించింది. ఈ లక్ష్యాన్ని సాధించడం కోసం గ్రామ పంచాయతీలు ఎన్నుకొన్న ప్రతినిధులతో "పంచాయతీ సమితులు" అనే కొత్త సంస్థలను ఏర్పాటు చేయాలని ఆసంఘం సిఫార్సుచేసింది-

ఈసమితి బ్లాకు స్థాయిలో పని చేస్తుంది- ఇది వ్యవసాయాభివృద్ధి, పశుపోషణ కుటీరపరిశ్రమలు, పజ్రారోగ్యం, ప్రాథమిక పాఠశాలలు వీటికి సంబంధించిన వ్యవహారాలను చూస్తుంది- సమితికి ప్రత్యేకంగా కొన్ని ఆదాయ ఆధారాల కేటాయిస్తారు- వీటితోపాటు బ్లాకు ప్రాంతంలో వెచ్చించే కేంద్రరాష్ట్ర విధులన్నిటినీ గూడా సమితికి అప్పగిస్తారు.

పై పథకాన్ని భారతీయ అభివృద్ధి మండలి సూత్రప్రాయంగా ఆమోదించిందేగాని ఇదమిత్థంగా ఇలా చేయవలసిందని రాష్ట్రాలకునిర్దేశించలేదు- స్థానిక పరిస్థితులకు అనుగుణంగా వికేంద్రీకరణ సాగించుకోడానికి రాష్ట్రాలకు అధికారం యివ్వబడింది- ఆంధ్ర, మద్రాసు, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలు ఈ విషయంలో అప్పుడే చర్యలు తీసుకున్నాయి-ఇతర రాష్ట్రాల శాసనసభలు వికేంద్రీకరణ చేయవలసిన శాసనాలను గురించి పరిశీలన జరుపుతున్నాయి-

ఇలా ప్రతి గ్రామంలోను స్వయం పరిపాలకమైన ప్రజా సంస్థలను ఏర్పాటు చేయడానికి దేశవ్యాప్తంగా క్రమగతిని కృషి జరుగుతోంది- ఈ సంస్థలుఅవసరమైనప్పుడుప్రభుత్వం నుండి సాంకేతిక అర్థిక సహాయం స్వీకరించి, తమ ప్రాంతాలను పరిపాలించుకుంటూ వారి అభివృద్ధికి సర్వవిధాలా పాటుపడతాయి-దేశంలో ప్రజాస్వామ్యం వేళ్ళుపాతుకోడానికి ఈ చిన్నచిన్న "రిపబ్లిక్"లు ఎంతైనా తోడ్పడతాయి-



క్రొత్త కానుక... 'న్యూ ప్రముఖ్' మోడలు 731

శ్రావ్యమైన ధ్వని! దివ్యమైన పనితనము! ఏళ్లతరబడి మన్నిక!

నేషనల్-ఎక్కోవారి యీ దివ్యమైన రేడియోలో ఎన్నో విశేషాంశములు కలవు. దీనికి 7 వాల్వులు, 8 బ్యాండులు కలవు మరియు దీని ధ్వని ఎంతో స్పష్టముగా ఉంటుంది. దీనిలో ట్యూన్డ్ ఆర్. ఎఫ్. స్టేజి కలదు. బయట లౌడ్‌స్పీకరు మరియు గ్రామఫోను పిక్-అప్ పెట్టుకొనుటకు ఏర్పాట్లు ఉన్నాయి. అంతేకాక యిది భారతదేశపు శీతోష్ణస్థితికి తగినట్లు పూర్తిగా 'మాన్‌సూన్‌ప్రూఫ్' చేయబడినది.

రు. 625/- నెట్ స్థానిక పన్నులు అదనము

జెనరల్ రేడియో & అప్లయన్సెస్ ప్రైవేట్, లిమిటెడ్

ఒపేరా హౌస్, బొంబాయి 4 • 3 మదన్ స్ట్రీట్, కలకత్తా 13 • ఫ్రేజర్ రోడ్, పాట్నా • 1/18 మౌంట్ రోడ్, మద్రాసు • 36/79 సిల్వర్ జూబ్లీ పార్క్ రోడ్, బెంగుళూరు • భోగ్రియాన్ కాలనీ, దాందిని చౌక్, ఢిల్లీ

GRA 7698

విజయవంతమైన 12 వ సంయుక్త వారం!

అతి పవిత్రమైనది మనువు.

అయినప్పటికీ మనువును విడదీయాలని కొందరు మానవులు వయత్నిస్తూంటారు. మానవులకీ, మనువుకీ మధ్య జరిగే ఈ సంఘర్షణలో అంతిమవిజయం మాంగల్య బలానికే లభిస్తుందని ఈ చిత్రం ఋజువుచేస్తుంది

అన్నపూర్ణా వారి

మాంగల్యబలం

తారా: సావిత్రి, రాజసులోచన, కన్నాంబ, సూర్యకాంతం, వాగేశ్వరరావు, రంగారావు, రేలంగి, రమణారెడ్డి

ప్యాలెస్ అజంతా రామా

హైదరాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

(Trupix) అటలసమయాలు: 6-15, 9-30 గం॥ (నవయుగ రిలీజ్)

రేడియో

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోహెర్జ్)

మంగళవారం, ఫిబ్రవరి 17

ఉ॥ 6-30 సుప్రభాత్ (భ), 6-35 కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని 7-00 తె-వా, 7-15 టి-పి హెచ్-కృష్ణమాచారి- వయొలిన్ [విజయవాడనుండి రిలే], 7-45 సంగీతశిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీతపాఠం, 8-45 ప్రసార సమాప్తి

మ॥ 12-30 మీరాబాయ్ హిందూస్థానీ గాత్ర సంగీతము, 1-00 కార్మికుల కార్యక్రమము, 1-30 వాద్యగోష్ఠి, 1-50 తె-వా, 2-00 వాద్యస్వరం (భ), 2-10 ఉ-వా, 2-20 పాఠశాలలకు (ఉర్దూ) 2 50 వాద్య సంగీత్ (భ), 3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు [విజయవాడనుండి రిలే], 3-30 విరామ సంగీతము 3-45 ఉన్నతపాఠశాల విద్యార్థులకు 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15కన్నడమున కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 మరాటీలో కార్యక్రమము, 7-30 'సాహిత్యనందిని' [విజయవాడనుండి రిలే], 7-45ఆప్ కావత్ మిలా-లోతల ఉత్తరాలకు జవాబులు [ఉర్దూ] 7-50 విజ్ఞాన్ కీ ప్రగతీ ప్రసంగము [హిందీ] మధుసూదన్ చతుర్వేది, 8-00 లోతలు కోరిన పాటలు (భ), 8-30 లయచిత్రం (భ), చిత్తూరు సుబ్రహ్మణ్యవిశ్వేశ్వరుల బృందము, 9-00 అం-వా, 9.15 ఉ-వా, 9-30 తెలుగాగ్రహ్ వాటిక [హిందీ] రచన. జీవాఅవస్థీ, 10-00 హేపీ వేలి, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

42.02 మీ (7140 కిలోహెర్జ్)

ఉ॥ 6-30 హైదరాబాదు ఎ వలె 8-45 ప్రసార సమాప్తి

30.83 మీ (9720 కిలోహెర్జ్)

మ॥ 12-30 హైదరాబాదు ఎవలె 2-10 టి- ఎన్- రాజరత్నంపిళ్ళై వాదస్వరం (భ), 2-20 ఎన్- భానుమతి, 2-50 హైదరాబాదు ఎ వలె, 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14 మీ (4988 కిలోహెర్జ్)

సా॥ 6-00 హైదరాబాదు ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, పురాణకాలక్షేపం పమ్మిలక్ష్మీనారాయణశాస్త్రి, 7-30 హైదరాబాదు ఎవలె, 7-45 గేయమాలిక (భ), మహారాజపురం విశ్వనాథ అయ్యర్, 8-00 హైదరాబాదు ఎవలె, 9-15 శాస్త్రీయ సంగీతం (భ), 9-30 హైదరాబాదు ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోహెర్జ్)

ఉ॥ 6-30 సుశ్లోకోదయం, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 టి.పి.హెచ్. కృష్ణమాచారి: వయొలిన్ 7-45 సంగీత శిక్షణ, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార్థసమాప్తి.

మ॥ 12-30 అధికార్ల నరసింగరావు, 1-00 కార్మికులకార్యక్రమము, [హైదరాబాదునుండి రిలే], 1-30 అరియక్కుడి రామానుజ అయ్యంగార్ (భ), 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

3-00 మాధ్యమిక పాఠశాల విద్యార్థులకు, 3-30 లోతలు కోరినపాటలు, 3-45 ఉన్నత పాఠశాల విద్యార్థులకు [హైదరాబాద్ నుండి రిలే] 4-15 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సాహిత్యనందిని కథానిక రచన. వట్టికొండ విశాలాక్షి, 7-45 కాగ ప్రసారము 8-00 టి- పి హెచ్- కృష్ణమాచారి. వయొలిన్, 8-30 లలితసంగీతం (భ), 9-00 అం-వా, 9-15 రామవాధపురం శ్రీనివాస అయ్యంగార్ తిల్లాన, 9-30 ఎ-బి-ఆర్- వాద్యబృందం, 10-00 అధికార్ల నరసింగరావు, 10-30 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.

శ్రీ అజయ ఘోష్

లండన్, ఫిబ్రవరి 15

భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ అజయఘోష్ నేటి ఉదయం పెకింగ్‌నుండిమాస్కోమీదుగా విమానంలో స్వదేశానికి బయల్దేరారు అయన పెకింగ్‌లో ఐదురోజులు గడిపారు.

భిన్నవాదుల నిర్ణయానికి ప్రజాసోషలిస్టుల హర్షం

వారంతా పి. ఎస్. పి. లో చేరాలని విజ్ఞప్తి

హైదరాబాద్, ఫిబ్రవరి 15

ఆంధ్ర ప్రదేశ్ ప్రజా సోషలిస్టు పార్టీ కార్యవర్గం ఒక తీర్మానములో కాంగ్రెసు భిన్నవాదులు డెమాక్రటిక్ పార్టీని ఏర్పాటుచేసుకోవడంపట్ల హర్షం ప్రకటించినది, దేశంలో ప్రజాస్వామ్య ఉద్యమాన్ని బలపర్చడానికి వారంతా ప్రజా సోషలిస్టుపార్టీలో చేరాలని విజ్ఞప్తిచేసింది.

కార్యవర్గం కొత్త పార్టీ విధానాన్ని కార్యక్రమాన్ని ప్రశంసించినది

ప్రజాసోషలిస్టుపార్టీ కార్యవర్గం గత రెండురోజులుగా సమావేశమై రాష్ట్రంలోని రాజకీయ పరిస్థితిని పరిశీలించినది.

కార్యవర్గం మరో తీర్మానములో లోకసభలోని సోషలిస్టుపార్టీ వాయకుడు శ్రీ పి పి రాజు ఆంధ్రప్రదేశములోని సోషలిస్టు వర్గాల ఐక్యతకు చేస్తున్న కృషిని ప్రశంసిస్తూ వారంతా పి ఎస్ పి లో చేరాలని అభ్యర్థించినది

ఆంధ్రప్రదేశ్ ప్రజాసోషలిస్టుపార్టీ వాయకులు శ్రీ ఎస్ బి.గిరి, శ్రీ జి-పి కొండయ్య ప్రభృతులు శీయుతులు పి పి రాజు, బి ఎస్-మహాదేవ్ సింగ్ ప్రభృతులను కలుసుకొని దక్షిణదేశములో-ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో-ప్రజాస్వామ్య ఉద్యమ నిర్మాణాన్ని గురించి చర్చలు జరిపారు.

విశ్వవిద్యాలయ పని వారికి కరువుభత్యం యివ్వడానికి నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 15

1957 లో జరిగిన 44 రోజుల సమ్మె కాలానికి విశ్వవిద్యాలయ పని వారికి వేతనం యివ్వడానికిఉస్మానియా విశ్వవిద్యాలయ అధికారులు అంగీకరించారు- కార్మికులకు రు 6 అదనంగా కరువుభత్యం యివ్వడానికి కూడా విశ్వవిద్యాలయం అంగీకరించినది-

విశ్వవిద్యాలయ అకడమిక్ కౌన్సిల్ సమావేశంలో కార్మికుల యీ అభ్యర్థనలు ఆమోదించబడినవి.

ఐ-ఎన్-టి-యు సి-కి అనుబంధించబడిన విశ్వవిద్యాలయ పనివారిసంఘ సర్వ సభ్య సమావేశంలో శ్రీ జి వెంకటస్వామి. (ఎం-ఎల్-ఎ-)పైనిర్ణయాలను తెలియజేశారు-

---

నాగార్జునసాగర్ ప్రాజెక్టు పనివారిసమ్మె

హైదరాబాద్, ఫిబ్రవరి 15

సోషలిస్టుల ఆధీనంలో గల వాల్గు వేల మంది కార్మికులున్న నాగార్జున సాగర్ ప్రాజెక్టు పనివారి సంఘము తీర్మాన్ని హెచ్చించాలని కోరుతూ సమ్మెను ప్రారంభించినట్లు హైదరాబాద్ మజ్దూర్ సంఘాధ్యక్షుడు శ్రీ బి ఎస్. మహాదేవసింగ్ ప్రకటించారు.

ఈ కార్మికులలో కంట్రాక్టర్లదగ్గర పని చేసేవారుకూడ ఉన్నారు,

సమ్మెలో పాల్గొన్నవారు 1200 మంది ఉన్నారని ప్రతిపక్షం అంచనా వేస్తున్నది.

'బాధితుడు'

శ్రీమర్ల అప్పారావు

కాంచెదేల నేనన్నట్లు కమలనయన కాటుకల కండ్లలోనదె కాటుచూపు
నీదుచూపుల కాటుకు నేను లేను నిలువలేను, ఓయినుహాసినీ! అవధారు!!

వనిత నీబాహువులు వాకు బంధనాలు ప్రమదనీదుకౌగిలి కాకుబందిశాల అతివ నీకు బందీనయి నమునలించు అలవి కానట్టి అమర సౌఖ్యాలందు,

ఓయి! గాన వరస్వతి తీయనైన నీదు కమనీయ కోకిల నిరువ మాన పగల గాంధర్వ గానస్రవంతిలోన మరికి ములుగుచు తేలుచునుండిపోదు!

ఫిబ్రవరి 27వ తేదీన

ఎన్. జి. ఓ. ల సెలవు

ఎ పి. టి యు సి.

అధ్యక్ష కార్యదర్శుల సమర్థన

హైదరాబాద్, ఫిబ్రవరి 15

ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ మక్దూమ్ మొహియుద్దీన్ [ఎం ఎల్ ఎ] కార్యదర్శి శ్రీ ఎస్. సత్యనారాయణ రెడ్డి గారలు ఫిబ్రవరి 27 వ తారీకున పే కమిటీరివేదికకు నిరసనగా ఆఫీసులకు వెళ్ళకూడదను నిర్ణయాన్ని ప్రోత్సహిస్తూ ఒక ప్రకటన చేసిరి

వారి ప్రకటనలో ప్రభుత్వము తమ అవివేక విధానమును మార్చుకొనుట లేదని, ప్రభుత్వోద్యోగులన్యాయమైన హక్కులను ఇళ్ళ అద్దె భత్యమును, సుప్రధానముగా పరిశీలించుటలేదని ఆరోపించిరి, వారందరుమూలమున ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకు సంబంధించిన అనుబంధ సంస్థల వన్నిటిని [ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు మజ్దూర్ సంఘములు కూడ] ఫిబ్రవరి 27 వ ఎన్. జి. ఓ. ల చర్చకు పూర్తి సహకారమివ్వవలయునని కోరిరి

ఐ ఎన్. టి యు. సి. హైదరాబాద్‌శాఖ అధ్యక్షుడు శ్రీ జి సంజీవ రెడ్డి అఖిలభారత ఐ ఎన్ టి. యు సి కార్యవర్గ సభ్యుడుగా ఎన్నుకోబడినారు.

నేటి రాత్రి

ప్రేక్షకులు అద్భుతముగా పొగడుచున్న ఉజ్జ్వల చిత్రము.

నవకేతన్స్

కాపాలా

తారా: దేవానంద్, మధుబాల, నళినీజయవంత్, కిషోర్ సాహు, నజీర్ హుసేన్, సప్రూ, ఆగ.

రాయల్ హైదరాబాద్. & లిబర్టి హైదరాబాద్

నేడు 2 ఆటలు 6-30 మరియు 9-30 గం॥

(శ్రీ) సినీ కార్పొరేషన్ విడుదల

(Trupix)

నేటి రాత్రి నేటి రాత్రి

"సంపూర్ణ రామాయణం"

(తెలుగు)

నటీనటులు: పద్మిని, ఎన్. టి. రామారావు, శివాజీగణేశన్, జి వరలక్ష్మి ఎమ్ ఎన్. రాజమ్, వాగయ్య, సంధ్య, కన్నాంబ.

దీపక్ & రాజేశ్వర్

హైదరాబాద్. సికింద్రాబాద్.

నేడు 2 ఆటలు 5-30, 9-15 గం॥

(Trupix) ఫిల్మిస్థాన్ విడుదల

సహకారోద్యమము :

రైతు కృషికి తగు ఫలసాయం:

షట్పూర్వ కార్యక్రమం

సహకారోద్యమం ప్రజోద్యమంగా కొనసాగాలని, సభ్యులందరూ ఒకర్నొకరు బాగా అర్థంచేసుకొని, సంఘంలోని బలహీనవర్గాల పునరుద్ధరణపట్ల ఆసక్తితో పరస్పర బాధ్యతలను గుర్తించి వ్యవహరించాలని పునరుద్ఘాటిస్తూ జాతీయాభివృద్ధి కుండలి సహకారోద్యమ ప్రయోజనాన్ని వివరిస్తూ యిటీవల చేసిన తీర్మానం భారతదేశంలోని సహకారోద్యమానికి నిర్దిష్టమైన స్వరూపాన్ని కల్పించింది. భారతదేశంలో యీ ఉద్యమం 1904 లో పరపతి వ్యవస్థగా ప్రారంభమైంది.

సహకార సంఘాలు యికనుంచీ పంచాయితీలతోపాటు వ్యవసాయోత్పత్తులను తీవ్రతరం చేయడానికీ, స్థానిక అంగబలాన్నీ, యితర సంపదలనూ సమీకరించి గ్రామ ఆర్థిక వ్యవస్థను పునర్నిర్మించడానికీ మూలకందం కావాలి. ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనడం ఉద్యమ ప్రయోజనాలదృష్ట్యా నిర్మాణ కార్యక్రమాలద్వారా యీ సంస్థల కృషిని బలపర్చడం, యీ ఉద్యమాని ప్రధాన ఆదేశ సూత్రాలు.

గ్రామసహకార సంఘాలు అనుసరించవలసిన కార్యాలలో యీ క్రిందివి కొన్ని.-

నీటి వనరుల పూర్తి వినియోగం, మేలురకం వ్యవసాయ విధానాలు, మెట్టసాగు సౌకర్యాలు, రైతులకు పరపతి, సాధన సంపత్తుల కల్పన, భూసార రక్షణ

గ్రామ కుటుంబాలన్నింటికీ తృతీయ ప్రణాళికా కాలం ఆఖరుకు సహకారోద్యమం క్రిందకు తీసుకురావాలి.

షట్పూర్వ కార్యక్రమం

సహకార సంఘాల అభివృద్ధికి ద్వితీయ ప్రణాళిక క్రింద ఒక షట్పూర్వ కార్యక్రమాన్ని తలపెట్టారు. అవి ఇవి

పరపతి, నిలవ సౌకర్యాలు. గిడ్డంగులు, ప్రోసెసింగ్, మార్కెటింగ్ సహకార వ్యవసాయం, సిబ్బందికి శిక్షణ.

1951 నుంచి 1956 వరకూ, సహకార సంఘాల సంఖ్య 18 లక్షల నుంచి 24 లక్షలకూ, సభ్యుల సంఖ్య 1 కోటి 40 లక్షలనుంచి 1 కోటి 86 లక్షలకూ, డిపాజిట్లు మొత్తం 90 కోట్లనుంచి 141 కోట్ల రూపాలకూ, నిర్వహణ వ్యయము 75 కోట్లనుంచి 469 కోట్లకూ పెరిగాయి మరుగారు చేసిన ఋణాల మొత్తము 86 కోట్లనుంచి 141 కోట్ల రూపాలకు పెరిగింది

ద్వితీయ ప్రణాళికా కాలము మొదటి రెండు సంవత్సరాలలో 4,529 పెద్ద రకం సంఘాలు ఏర్పడ్డాయి ఇవి సుమారు 64,746 గ్రామాలకు సహాయపడుతున్నాయి. వర్తమాన సంవత్సరంలో భారత భాగాలలోనూ, పెనుకబడ్డ ప్రాంతాలలోనూ, 1783 సంఘాలను నెలకొల్పాలని తలపెట్టారు ప్రస్తుతం గల అనేక సెంట్రల్ బ్యాంకులు, సహకార బ్యాంకులు పటిష్టపరచేశారు వివిధ సహకార పరపతి సంఘాలకూ రాష్ట్రప్రభుత్వాలు వాటా మూల ధనం క్రింద 1956-57 లో 160 లక్షల రూపాలు, 1957-58 లో 584 లక్షల రూపాలు యిచ్చారు.

రైతుకు ఋణ సౌకర్యం

ఈ కార్యక్రమంలో భాగము క్రింద రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా 1955 లో జాతీయ వ్యవసాయ పరపతి- దీర్ఘకాలిక నిర్వహణ-నిధిని, జాతీయ వ్యవసాయ పరపతి- స్థిరీకరణ- నిధిని యేర్పాటు చేసి, మొదటిదానికి 20 కోట్ల రూపాలనూ, రెండవదానికి 2 కోట్ల రూపాలను యిచ్చింది. మొదటి నిధినుంచి రాష్ట్ర ప్రభుత్వాలకు సహకార పరపతి సంఘాల వాటా మూల ధనానికిగాను ఋణాలు యిచ్చారు. రెండవ నిధిని క్షామాలు, అనావృష్టి పరిస్థితులు సంభవించినప్పుడు కీలక బ్యాంకులకు, జిల్లా సహకార బ్యాంకులకు యిచ్చే స్వల్పకాలిక ఋణాలను మధ్యరకం ఋణాలుగా మార్చడానికి రిజర్వు బ్యాంకు వినియోగిస్తుంది-

సొసైటీలు యిచ్చిన స్వల్ప, మధ్యరకం, దీర్ఘకాలిక ఋణాల మొత్తం చెప్పుకోదగినంత పెరిగింది. ఈ మొత్తం 1955-56 లో 53 కోట్ల రూ. లు 1956-57 లో 70 కోట్ల రూ. లు, 1957-58 లో 100 కోట్లు 1958-59 లో యీ మొత్తం 1.0 కోట్లకు పెరగగలదని అంచనా అంటే 1953 మార్చి ఆఖరుకు రైతులు అప్పుతీసుకొన్న మొత్తంలో నూటికి 18 వంతులు సహకార సంఘాలద్వారా యివ్వడం జరుగుతుంది. 1951 52 లో రైతులు తీసుకున్న మొత్తం ఋణం 7.0 కోట్ల రూ. లు.

ధాన్యం నిలవ సౌకర్యాలు

గ్రామాల స్థాయిలోనూ, మండీ స్థాయిలలోనూ ధాన్యం నిలవ సౌకర్యాల కల్పన సహకార మార్కెటింగు వ్యవస్థను అభివృద్ధి చేయడానికి అతి ముఖ్యం. ద్వితీయ ప్రణాళికా కాలంలో పెద్దరకం సొసైటీలు 4 000 గిడ్డంగులనూ మార్కెటింగ్ సొసైటీలు 1500 గిడ్డంగులనూ, కేంద్ర, రాష్ట్ర గిడ్డంగి సంస్థలు చాలా గిడ్డంగులను నిర్మించాలని తలపెట్టారు కేంద్ర గిడ్డంగులసంస్థ యిప్పటివరకూ వివిధ ప్రాంతాలలోనూ 9 గిడ్డంగులను నిర్మించింది.

పెద్దరకం సంఘాలు 376 గిడ్డంగులనూ, మార్కెటింగు సొసైటీలు 218 గిడ్డంగులనూ నెలకొల్పడానికి జాతీయ సహకార అభివృద్ధి గిడ్డంగులబోర్డు 1956 57 లో రాష్ట్రప్రభుత్వాలకు 48 43 లక్షల రూపాలు సుంకారుచేసింది- 1957-58 లో కేంద్ర ప్రభుత్వం 134 లక్షల రూపాలకు రాష్ట్ర ప్రభుత్వాలకు యిచ్చింది- ఆ మొత్తంలో పెద్ద సొసైటీలు 984 గిడ్డంగులనూ, మార్కెటింగు సొసైటీలు 435 గిడ్డంగులనూ నెలకొల్పాలని తలపెట్టాయి-

ప్రధానమైన పంటనుంచి చిల్లర దినుసుల తయారీ

ప్రధానమయిన వ్యవసాయోత్పత్తులనుంచి చిల్లర దినుసుల తయారు చేసే పాకశాలలనుకల్పించడం గ్రామ పరపతిపథకంయొక్క ప్రధానలక్ష్యము పరిపంటనుంచి తవుడు చిట్టు లాటివి తయారుచేయడం యిలాంటిదే

రైతులసహకారపరపతాన్ని ఫ్యాక్టరీల వ్యవస్థీకరణకు 36 యూనిట్లకు తైనట్లు యియ్యాలి-ఈ ఫ్యాక్టరీల దీర్ఘకాలిక అవసరాలను తీర్చడానికి పరిశ్రమల అభివృద్ధినంస్థ సహకార సంఘాలను 13 కోట్ల రూపాలను ఋణంగా ఇచ్చింది. సహకార పంచదార ఫ్యాక్టరీలలో వాటాలను కొనడానికి కేంద్ర ప్రభుత్వమూ, జాతీయ సహకార అభివృద్ధి గిడ్డంగుల బోర్డూ రాష్ట్ర ప్రభుత్వాలకు 3 కోట్ల రూపాలు ఋణంగా యిచ్చాయి

ఈ ఫ్యాక్టరీలలో ఉత్పత్తి 1960-61 వ సంవత్సరం ఆఖరుకు దేశములోని పంచదార మొత్తం ఉత్పత్తిలో నూటికి 20 వంతులకు అందుకోగలదు. ప్రత్తినుంచి చిత్తులు తీయడము, బెల్లం తయారు చేయడం, నూనె గానుగలు, బియ్యం మరల నిర్వహణ మొదలైనవాటిని సహకార సంఘాలు నిర్వహిస్తున్నాయి.

మార్కెటింగు

సహకార మార్కెటింగు విధానాన్ని అభివృద్ధి చేసి, పరపతి సంఘాలతో దానిని అనుబంధించడం ఋణాల సక్రమ వసూళ్ళకు అత్యవసరం.

ద్వితీయ ప్రణాళికలో 1900 ప్రాథమిక, జిల్లా మార్కెటింగు సొసైటీలను, రాష్ట్రీకి యూనియనును ఏర్పాటుకి ఒక్కొక్కటి చొప్పున కీలక మార్కెటింగు సొసైటీలు నెలకొల్పడానికి తలపెట్టారు. 1956-57 సంవత్సరాలలో 251 మార్కెటింగు సొసైటీల వ్యవస్థీకరణ, పునర్వ్యవస్థీకరణలు జరిగాయి 1957 58 లో 399 ప్రాథమిక, జిల్లా మార్కెటింగు సొసైటీలనూ, 9 కీలక మార్కెటింగు సొసైటీలను వ్యవస్థీకరించడానికి కేంద్రప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వములకు సహాయపడింది. సహకార మార్కెటింగు సొసైటీల వాటా మూలధన సేకరణకు తోడ్పడే నిమిత్తము జాతీయ సహకారాభివృద్ధి గిడ్డంగుల మండలి 1956-57 లో రాష్ట్రాలకు 45 27 లక్షల రూపాలు ఋణాన్ని యిచ్చింది. 1957 58 లో కేంద్రప్రభుత్వం యిందు నిమిత్తం 70.52 లక్షల రూపాలు నిచ్చింది.

1956 57 లో ఉత్తర ప్రదేశ్ లోని 40 సొసైటీలు సుమారు 70 లక్షల రూపాలు విలువ చేసే 4 లక్షల మణుగుల ఆహార ధాన్యాలు, నూనె గింజలకు మార్కెటింగు సౌకర్యాలు కల్పించాయి అదే సంవత్సరంలో మద్రాసు రాష్ట్రంలో 105 మార్కెటింగు సొసైటీలు 170 64 లక్షల రూపాల విలువ గల వ్యవసాయోత్పత్తులను విక్రయించాయి.

ప్రాథమిక మార్కెటింగు సొసైటీలు వ్యవసాయోత్పత్తులకు అమ్మకం యేర్పాటు చేయడమేగాక, సభ్యులకవసరమైన ఆత్యవసర వస్తువులను సరఫరా చేస్తున్నాయి ఉత్తర ప్రదేశ్ లో 1500 విత్తనాల స్టోర్సులు 15 లక్షల మణుగుల మేలు రకము విత్తనాలను సరఫరా చేశాయి ఒరిస్సాలో 500 సంఘాలు విత్తనాలను పంచిపెట్టాయి పంజాబులో మార్కెటింగు సొసైటీలు 95 లక్షల టన్నుల విత్తనాలను సరఫరా చేశాయి సత్రజని ఎరువుల మొత్తములో నూటికి 60 వంతులు సహకార సంఘాలద్వారా సప్లయి అవుతోంది

మిగతా లు వ్యవసాయోత్పత్తుల ఎగుమతి కలాపాలనుకూడ నిర్వహించడానికి యీ సంఘాలను ప్రోత్సహిస్తున్నారు

సహకార వ్యవసాయం

ముఖ్యంగా భూకమతాల గరిష్ట పరిమితుల అమలు ఫలితంగా ఏర్పడిన మిగులు భూములు, భూపరతిలేని వ్యవసాయ కార్మికులకు, నిర్వాసులకూ గాను ప్రభుత్వం సొంతలాయకీ తెచ్చే భూములకు సహకార వ్యవసాయ సంఘాలను నెలకొల్పాలని ద్వితీయ ప్రణాళికలో తలపెట్టారు. ఉత్పత్తుల పెంపుదలకు తోడ్పడే సహకార వ్యవసాయ సంఘాలను నెలకొల్పాలని ద్వితీయ ప్రణాళికలో తలపెట్టారు. ఉత్పత్తుల పెంపుదలకు తోడ్పడే సహకార వ్యవసాయ విధానాన్ని రూపొందించే నిమిత్తం 1958 నుంచి 61 వరకూగల మూడుసంవత్సరాలలోనూ సమష్టి వ్యవసాయంలో 3 వేల ప్రయోగాలను జరపడానికి తలపెట్టారు.

శిక్షణ సౌకర్యాలు

వివిధ సహకార అభివృద్ధి పథకాల నిర్వహణ కవసరమైన శిక్షణ పొందిన సిబ్బందిని సమకూర్చడానికి ఒక సమగ్రమైన శిక్షణ పథకాన్ని రూపొందించారు. ఈ పథకం క్రింద అనేక కేంద్రాలలో శిక్షణ యిస్తున్నారు ద్వితీయ ప్రణాళికాలక్ష్యాల దృష్ట్యా యీ కార్యక్రమం క్రింద 1958 మార్చి 31 వరకూ సాధించిన అభ్యుదయం యీ క్రింది జాబితా వివరిస్తున్నది

	లక్ష్యాలు	1958 మార్చి 31 వరకూ సాధించిన అభ్యుదయం
సిబ్బందిలోని తరగతులు		
ఉన్నత సిబ్బంది	400	310
మధ్యరకం - ప్రవీణులతో సహా	1,600	1,136
సహకార్డి సేలు సిబ్బంది	30,000	14,000
బ్లాకుస్థాయి సిబ్బంది సహకారోద్యోగులు	4,000	1,220

సహకార సంఘాల సభ్యులూ, కార్యకర్తలూ సహకార విద్యను గురించికూడ ప్రత్యేక శ్రద్ధతీసుకుంటున్నారు. ఇటీవల ప్రారంభించిన పథకంక్రింద అట్టివారిలో 50 వేల మందికి శిక్షణ యిచ్చారు. సహకార సంఘాలలో సభ్యులైన 9 లక్షల మందికి యీ సౌకర్యం క్రమేణా విస్తరిస్తారు

మద్యపాన నిషేధము

-స్వామీ సీతారాం

ఈ కాళసౌభాగ్యదినము డిసెంబరు 29 యివున్నది ఆరోజునే మహాత్మాజీ 25 సంవత్సరములవారు మా వినయాశ్రమమును తెరచిరి. కావున ఆ దినము యొక్క పవిత్రతయు ప్రాముఖ్యమును మాకు ఆకర్షవంతములుగ నున్నవి

మనదేశములో ప్రకృతి సహజముగ పెరుగు వాలుగురకాల చెట్లనుండి తియ్యని రసము వచ్చుచున్నది తాటి చెట్టు ఈతచెట్టు కొబ్బరిచెట్టు, సగ్గు బియ్యపు చెట్టు ఇవి కాకళక్కడక్కడ పెరుగు ఇప్పచెట్టునుండికూడ కొంత తియ్యనిరసమువచ్చును ఈచెట్లద్వారా వచ్చు రసము ప్రకృతి సిద్ధముగా తియ్యగా నుండి ఆరోగ్యప్రదముగ నుండును ఆరసము నుండి బెల్లము, పంచదార, కలకండ, వివిధ రకము లైన మిఠాయిలు తయారు చేయవచ్చును

ఎండ వేడిమి హెచ్చుగ మన్నచోట ఆతియ్యని రసము పులుపెక్కును. దానిని నివారించుటకు లొట్లలో మన్ను వాడుచున్నారు. సున్నము గాక యితరవస్తువులను ఏమైన వాడవచ్చునాయని శ్రీగజాననవాయక్ గారు ప్రయోగములు చేయుచున్నారు ప్రొద్దెక్కకముందు యీరసము తీసిన యెడల తియ్యగా నేయుండును ప్రొద్దెక్కినకొలది, ఉష్ణ ప్రదేశములలో అరిపుల్లగా మారును. మంచు ప్రదేశములలో సున్నము అక్కర లేకుండగనే యీరసము తియ్యగానుండును

మహాత్మాజీ మొట్టమొదట మద్యపాననిషేధ ఉద్యమము సాగించినప్పుడు యీచెట్లను కొట్టివేయదలచిరి. ఆయన స్వయముగా గొడ్డలిపెట్టి కొన్నిచెట్లను నరకివేసెను. ఆంధ్ర దేశములోను, పశ్చిమ బెంగాలులోను యీ రసము నుండి బెల్లము తయారు చేయుదురని ఆయనకు తెలియగానే వారి ఆశ్రమములో ఒకశాలను ప్రవేశపెట్టి శ్రీ గజాననవాయక్ గారి చేత ఆప్రయోగము చేయించెను గాంధీ సర్వసేవా సంఘము వార్షికసమావేశములు జరుగునప్పుడు ప్రత్యేక రాష్ట్రీయులకు శ్రీ గజాననవాయక్ తెల్పి అచ్చటప్రయోగములుచేసి ఫలితములు ప్రదర్శించుచుండెడివారు- అందులో అప్పటి కప్పుడు క్రొత్తక్రొత్తపద్ధతులను ప్రవేశపెట్టుచుండెడివారు- సేవాగ్రాంలో కొంతమందికి యీబెల్లము వగైరాలు చేయు పద్ధతులు నేర్పుచుండెడివారు-

మా వినయాశ్రమముకూడ ఒకరికి అచ్చట శిక్షణ నిప్పించెను-సర్కారు నుండి ఈయాశ్రమము పుల్లరల్లు బ్లాకు నుండి తియ్యకల్లు బ్లాకుకు మార్పించి, కొన్ని సంవత్సరములు బెల్లము ఉత్పత్తి చేసితిమి-ఈబెల్లము చేయు విధానము సర్కారు తరపున శ్రీ కాట్రగడ్డ శేషాచలంగారు యిచ్చుట క్రొత్తప్రయోగములు చేసిరి- మరియు ప్రదర్శనలు కూడా చేసిరి-సెంటిప్యూగలు తెచ్చి దానిద్వారా ఈ పానకమునుండి పంచదార చేయవచ్చునని తెలియజేసి యుండిరి-

15-8-1947 వ భారత సమ్మేళనమున స్వాతంత్ర్యమువచ్చి ఆంగ్ల ప్రభువుల పరిపాలన అంతరించినపిమ్మట డాక్టరు రాజేంద్రప్రసాద్ మన దేశ ఆహార మంత్రియై, దేశ వ్యాప్తంగా యీపరిశ్రమ సభివృద్ధిచేయుటకై శ్రీ గజాననవాయకుగారిని భారతప్రభుత్వ గౌరవ సలహాదారుగ పిలిపించిరి- వారు దేశవ్యాప్తంగా ప్రయోగములు చేయమొదలిడిరి-వారు అఖిల భారత కాళ సౌభాగ్య దినము డిసెంబరు 28 అని నిర్ణయించిరి- అదినమే యీకాటి బెల్లపు శాఖను ప్రభుత్వఆహార శాఖ క్రింద చేర్చుకొనిరి-

బొంబాయి ఖాదీగ్రామ పరిశ్రమల బోర్డు ఏర్పడినపిమ్మట శ్రీ గజాననవాయకుగారినిబోర్డుతరపున పనిచేయుటకు కోరియుండిరి-ఆబోర్డు యిప్పుడు కమీషను అయినది- ఇప్పుడు వారి కార్యస్థానము బొంబాయి రాజ్యములోని దహనులో పెట్టినారు-అచ్చటనే యీపరిశ్రమలో ప్రయోగములు పరిశోధనలు చేయుచున్నారు-

బొంబాయి బోర్డువారును, కమీషను వారును శ్రీగజానన వాయక్ గారును, నిర్మాణ కార్యక్రమ సంస్థల ద్వారాను రిజిష్టర్డు సంస్థల ద్వారాను సహకార సంఘముల ద్వారాను దీని నభివృద్ధి చేయ యిష్టపడుచున్నారు ఇప్పటికి సహకార సంఘములే మేలైనవని నిర్ణయించారు, అఖిల భారత సహకార మహాసమ్మేళన నాళ దానిని యేర్పాటు చేసియున్నారు అన్ని సంస్థలు సహకార సంఘములుగమారి, అఖిలభారత సహకార మహాసమ్మేళనములో అనుబంధ సంస్థలుగ చేరవలసి యున్నవి ఇక ముందు యీ పరిశ్రమలో పాటుపడువారు, సహకార సంఘములుగ యేర్పడుట అని వార్యమైనది ప్రతి రాజ్యములో యేర్పడిన స్టేట్ ఎడ్యయిబరీబోర్డు వీటినే ప్రోత్సహించుచున్నది.సహకార సంఘములో ప్రతి కార్మికునకు భాగస్వామిగ మండుటకు తన నైపుణ్యమును ప్రదర్శించుటకు అవకాశమేర్పడును. సాంకేతిక శాస్త్రజ్ఞులును, ధనాఢ్యులును యీ సహకార సంఘములో చేతమబుద్ధి ధన బలముల నుపయోగించి సామాన్యునకెంతయో మేలు చేయవచ్చును.

ఆంధ్రప్రదేశ్ లో అనేక వందల నీరా సహకార సంఘములు యేర్పాటైనవి యీసహకార సంఘము లేర్పడుచుటలో ఆంధ్రప్రదేశ్ రాజ్యము యితర రాజ్యములకన్న ముందంజ వేసియున్నది కాని యీ సహకార సంఘములు నిజమైన నీరా సహకార సంఘములా? లేక వాని పేరుతో వ్యవహరించు పుల్లకల్లు సంఘములా అని కొంతమందికి బలీయమైన అనుమానము కలదు జిల్లా ప్రణాళికా సంఘములును, యీ విషయముపై తమ సందేహములను బాహాటముగ ప్రకటించుచున్నవి గాంధీ ఆశ్రమ స్థాపకులగు శ్రీ ఎల్నేని సుబ్రహ్మణ్యంగారు యీ విషయమై సర్కారుకు బహిరంగ లేఖలు పంపియున్నారు. ఈ సహకార సంఘములు అనుమానించుటకు కొంత అవకాశము కలదు వీటి ద్వారా అవినీతి ప్రాబల్యమగుచున్నట్లు అనుమానము కలుగుచున్నది. ఇట్టి అనుమానముల నివారించుటకు ప్రభుత్వ కర్తవ్యమై యున్నది. వారు విచారణ జరిపి నిజానిజములను బయట పెట్టవచ్చును లేదా యీ కాలంతయు స్టేటు ఎడ్యయిబరీ బోర్డువారి కప్పగించి, బొంబాయిఖాదీకమీషన్ వారినియమాలకు లోబడియున్న స్టేటుఎడ్యయిబరీ బోర్డు పాలనలో మంచవచ్చును ప్రతి జిల్లాలోను అనుమానమున కతీతమైనకొన్ని సంస్థలు యీ పరిశ్రమయందు పని చేయుచున్నవి. వాటి పరిసరములయందున్న సహకార సంఘములో తయారగు బెల్లమంతయు యీనిష్కర్ష సంఘముల కప్పగించవచ్చును లేదా ప్యారీకంపెనీలాంటి ఒక స్వదేశ సంస్థను స్థాపించి, దానికి అన్ని జిల్లాల్లోని అన్ని సహకార సంఘముల బెల్లమంతయు అప్పగించవచ్చును దానివలన దేశమున కెంతయో మేలు కల్గును నీరా సహకార సంఘములు కాము ఉత్పత్తి చేయు నీరాలో నూటికి 10 వంతులు నీరాగా అమ్మినను అమ్మవచ్చును. మిగిలిన 90 వంతులు బెల్లముగ తయారు చేసి యీ పరిశ్రమ సభివృద్ధి చేయు సంఘముల కప్పజెప్ప వచ్చును.

ఆంధ్రప్రదేశ్ సర్కారువారు నీరా గీయు కాటి చెట్లకు సర్కారు తరపున పన్నువిధించినవారు అట్లుపన్ను వేయుటవలన పల్లకల్లులభివృద్ధి యగునే కాని, నీరాకు ప్రోత్సాహము లేదు గత రెండుసంవత్సరములనుండి ఇక్కడ కాటిచెట్లపు పరిశ్రమ నడచుచున్నది సర్కారు పన్ను విధించినయెడల నీరాలో పనిచేయు కార్మికులకందరికిని వారికి జీవనోపాధి గలుగక, వారు కష్టిమేణచాలించుకొందురు ఈపన్నును గూర్చి విహారు రాజ్యములో జరిగిన కాటిచెట్లపు ప్రచారకులసమావేశంలో ఖండించిరి. శ్రీ గజాననవాయక్ గారు ఖాదీ గ్రామోద్యోగపత్రికలో వ్యాసం వ్రాయుచు ప్రభుత్వము చెట్లకు పన్ను వేయుట తగదని సలహా చెప్పిరి

ఈ కాటిచెట్టు గీయువారికి జీవనోపాధి కల్పించుట ఒక్క ముఖ్యమయిన విషయమే కాని రాజ్యాంగ చట్టపు ఆదేశ అధ్యాయములో చెప్పియున్న సంస్కారము నమలు జరుపుట ముఖ్యమయియున్నది మహాత్మాజీతలపెట్టిన మద్యపాన నిషేధ ఉద్యమమును ఏ రాజ్యము ధనాశచేత వదలిపెట్టరాదు 1921 సంవత్సరమునుండి కాంగ్రెసు చరిత్ర తెలిసినవారు యీ సంస్కారములను వ్యాపింపజేయుటకు ఎట్టికష్టనష్టములకు లోనైరో ఎరిగియే యుందురు ఎట్లు దేహబాధనొందిరో చరిత్ర ప్రసిద్ధమైయున్నది, కాన యీపవిత్ర ఉద్యమమును, జాలిచేత భగ్నముచేయకుండా, మహాత్ముని ఉద్దేశమును, సంకల్పమును భగ్నము చేయకుండా ప్రజలును ప్రజాప్రభుత్వమును తోడ్పడవలయును .....

కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు అధ్యక్షురాలు శ్రీమతి దుర్గాబాయి దేశ్ముఖ్ ఫిబ్రవరి 17 వ సాయంత్రం 5 30 గంటలకు ఆంధ్ర యువతి మండలిహాలు (బర్కత్‌పూర) లో వధూజన స్త్రీల కండెన్స్ డ్ కోర్సుకు ప్రారంభోత్సవం చేస్తారు. శ్రీమతి శ్రీనగేశ్ అధ్యక్షత వహిస్తారు.

రూర్కెలా, భిలాయ్ ఉక్కు యంత్రాగారాలు



భారత రాష్ట్రపతి, డా॥ రాజేంద్రప్రసాద్ యీ నెల 8 వ తేదీన రూర్కెలా ఉక్కు యంత్రాగారానికి, ఆ తరువాతి రోజున భిలాయ్ ఉక్కు యంత్రాగారానికి లాంఛనంగా ప్రారంభోత్సవం జరిపారు

చాలా కాలంగా మనదేశములో ఉక్కు కొరతగా ఉంది ఈయంత్రాగారాలు ఉత్పత్తి ప్రారంభించడంతో ఆ కొరత తగ్గుతుంది

రూర్కెలా, భిలాయ్‌లలో రెండేసి దుర్గాపూర్ లో ఒక్కటి చొప్పున యీ సంవత్సరంలో అయిదు మరకొలుములు పని ప్రారంభిస్తాయి దుర్గాపూర్ లో మొదటి మరకొలిమి 1959 అక్టోబరులో పని ప్రారంభిస్తోంది దానితో యీ మూడు కర్మాగారాలూ రోజుకు అయిదువేల టన్నుల దుక్కు ఇనుము ఉత్పత్తి చేస్తాయి రెండో ప్రణాళికా కాలం అఖరుకు అరవై లక్షల టన్నుల దుక్కుయినుము లేదా నలభైలక్షల టన్నుల ఉక్కు ఉత్పత్తి కావాలన్నలక్ష్యం సాధించడమవుతుందనిఆశ

పైచిత్రంలో ఎడమవైపున భిలాయ్ కుడివైపున రూర్కెలా ఫర్నేసులను చూడవచ్చును

ప్రభుత్వోపాధ్యాయుల మహాసభలు

(మొదటి పేజీ తరువాయి)

నిన అవశ్యకతనుగూర్చి శ్రీ శేషయ్య సూచనలిచ్చారు ప్రాథమిక దశలో వాక్యపద్ధతిని ప్రవేశపెట్టవలసిన అవశ్యకతనుగూర్చి శ్రీ బాలిరెడ్డి శ్రీమతి జానకీదేవి, శ్రీ సి. గోపాల్. శ్రీ యం. వీరయ్య శ్రీనందయ్య చర్చించారు శ్రీ ఏలమ్మారావు పైక్షికపై నివేదిక సమర్పించారు.

స్కూల్స్ ఇనస్పెక్టర్ శ్రీమతి కమలా రాపోలు అధ్యక్షతను జరిగిన "సెకండరీ విద్య" స్పెషల్ కాన్ఫరెన్స్ సందర్భంలో వాంఖిడి మల్టిపర్పజ్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ అబ్దుల్ వాహీద్ బహుళోద్దేశాల్ పన్నత పాఠశాలల నెదుర్కొనుచున్న సమస్యలను చర్చించారు నిపుణులైన ఉపాధ్యాయులు, వలసిన బోధనా సామగ్రి, పనిముట్లు లేకపోవుటచే వెంటనే యీ లోపాలు నివారింపబడవలెనని ఉపన్యాసకులు హెచ్చరికచేశారు శ్రీ డి యస్ జద్దన్ నివేదికను చదివారు.

'పరిపాలనా వికేంద్రీకరణ' సమావేశం డిప్యూటీ డైరెక్టర్ డా॥ వి వి రామన్ రావు అధ్యక్షతను జరిగింది. శ్రీ మతిశక్కుబాయి చర్చను ప్రారంభించిరి సిద్ధాంత రీత్యా 'వికేంద్రీకరణను' ఆహ్వానిస్తూ, రెవెన్యూ అధికారులకు విద్యా విషయాలతో జోక్య మెంతమాత్రము పత్యక్షితములకు దారితీయదనియు, పాఠశాలల పరిపాలన, ప్రణాళికల యేర్పాటు,ఉపాధ్యాయులకు శిక్షణ విద్యాశాఖాధికారులే పూర్వమువలె నిర్వహిస్తూ పంచాయితీ సమితులు పాఠశాలల పాలన, క్రమమైన నిర్వహణాలయందు శ్రద్ధ చూపగలవని ఉపన్యాసకు లందరుఅభిప్రాయాలు వెలిబుచ్చారు. ప్రభుత్వోపాధ్యాయ సంఘాధ్యక్షులు శ్రీ వి వి రాఘవాచారి, శ్రీ రామమూర్తి (ఎం ఎల్ సి) కూడ చర్చలలోపాల్గొన్నారు

డిప్యూటీడైరెక్టర్ శ్రీ రామన్ రావు తమ ప్రసంగంలో వికేంద్రీకరణ వలన పరిపాలనలోని వివరీతమైన జాగు తొలగింపబడగలదనియు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు కూడా యెక్కువ సౌకర్యములు కలుగగలవనియు పాఠశాలాస్థాయి హెచ్చుకాగలదనియు'వికేంద్రీకరణ'ప్రయోగం విజయవంతము చేయవలసినదని ఉపాధ్యాయుల నర్థించారు శ్రీయం శ్రీనివాసరావు నివేదిక సమర్పించారు.

'బాలుర పశ్చాత్పరిచులు' అను శీర్షికపై సిటీ మాడల్ ప్రైమరి. స్కూల్ ప్రధానోపాధ్యాయిని శ్రీమతి యస్. రాజ్యలక్ష్మి చర్చను ప్రారంభించారు, వీరింధాకాదు హైస్కూల్ ప్రభుత్వోన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ యస్ అనదుద్దీన్ శాస్త్రరెత్నుకు అధ్యక్షతవహించారు పశ్చాత్పరిచులను పెంపొందించుటకు శ్రీమతి రాజ్యలక్ష్మి శాస్త్రీయ స్థాయిని వివిధ మార్గములను తెలిపారు డాక్టర్ గిడుగు నీలాపతి పిల్లలపుస్తకాల ప్రచురణ విషయంలోగమనించవలసిన అంశములను స్పష్టంచేశారు. శ్రీలచ్చారావు నివేదికను పఠించారు.

మహాసభల అంతిమ సమావేశానికి డాక్టర్ యస్. ఛాంలాల్ అధ్యక్షత వహిస్తూ జాతీయ విద్యావిధానాన్ని జయప్రదము చేయవలసినదని ఉపాధ్యాయులందరినీ అర్థించారు అనంతరము శ్రీ వి.వి రాఘవాచారి అధ్యక్షతను సర్వసభ్య సమావేశము జరిగింది

అద్భుతమైన 4 వ వారము

విజయా ప్రొడక్షన్సు

అప్పుచేసి పప్పుకూడు

[తెలుగు]

డా॥ ఎన్ టి. రామారావు, జమున జగ్గయ్య, సావిత్రి, సి ఎస్. ఆర్ ఎస్ వి రంగారావు, శివరావు రేలంగి, గిరిజ

ఇవి వరోజు గేవాకలర్ నృత్యములు

సాగర్ ప్యారడైజ్

హైద్రాబాద్. సికింద్రాబాద్

మార్కండేయ

వరంగల్.

(విజయ విడుదల)

(Trupix)

హైద్రాబాద్ వ్యవసాయ సహకార సంఘం

లిమిటెడ్

పబ్లిక్ గార్డెన్స్ ఎదుట, హైద్రాబాద్.

ఇంజన్ల అమ్మకం

ఈ క్రింది డీసల్ ఆయిల్ ఇంజన్లు తక్కువ ధరకు లభించగలవు

1. కొత్త ఇంజన్లు

1. ఆర్మ్‌స్ట్రాంగ్ నిడ్లీ . . 7 హెచ్. పి. (6×6") కేర్ పంప్‌తో కలపబడింది)	రు 2,500
2. లోలిందర్ . . 10 హెచ్ పి. (5×4" ఇంగ్లీష్ పంప్‌తో కలపబడింది)	రు. 3,000
3. ఫౌలర్ . . 8 హెచ్ పి.	రు. 2,400
4. టాంగై . . 6/7 హెచ్ పి.	రు. 1,600
5 లిస్టర్ 8 హెచ్. పి (ఎఫ్. ఆర్. ఐ. రకం)	రు 2,850
6 రస్టన్ హార్న్‌బీ (పవర్ లైన్) 4½ హెచ్. పి	రు. 1,600

2. రికండిషన్డు ఇంజన్లు

1. డిట్జ్ 5/6 హెచ్. పి.	రు. 1,000
2. పెండ్లింగ్ 5/6 హెచ్ పి	రు. 1,150
3. కవెంట్రీ విక్టర్ 5/7 హెచ్. పి.	రు. 900
4. ఫార్మన్ . . 8 హెచ్ పి	రు 1,200
5 హోవెట్ . . 8 హెచ్. పి	రు. 1,000
6 రస్టన్ IV ఎస్ హెచ్ (7/11 హెచ్ పి) (5×4" రస్టన్ పంప్‌తో డెంట్‌కవుల్డ్)	రు 3,500

(ఎ. వి. సుబ్బారావు)

స్పెషల్ ఆఫీసర్.

నేటి రాత్రి నేటి రాత్రి

క్రిక్కిరిసిన ప్రేక్షకులచే నడచుచున్నది.

ప్రభాత్ లో- హైద్రాబాద్.

ఫిబ్రవరి 22 తేదీవరకు ప్రతిరోజు 3 ఆటలు 2-30, 6-0 & 9-30 గం॥

చిత్రా - సికింద్రాబాద్.

ప్రతిరోజు 2 ఆటలు 6-0 & 9 30 గం॥

& లక్ష్మి - వరంగల్.

(Bahar)

Edited Printed and Published by N. Narotham Reddy M A for the Golkonda Pnblcation Lt